ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 07-02- 2024 | సంపుటి: 14 ,సంచిక: 306, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## సాగర్, శ్రీశైలంలను కేఆర్ఎంబీకి

# అప్పగించలేదు

### ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలి : సీఎం రేవంత్



- కాళేశ్వరం అవినీతిపై శ్వేతపత్రం నేపథ్యంలోనే బీఆర్ఎస్ కుట్ర..
- ఈ ప్రయత్నాన్ని తిప్పికొట్టాలి
- లోక్‌సభ ఎన్నికలను ఏమాత్రం తేలిగ్గా తీసుకోవద్దు
- అజాగ్రత్తగా ఉంటే మూల్యం చెల్లించుకుంటాం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (ప్రజాకలం ప్రతినిధి):** కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని ప్రదేశ్ ఎన్నికల కమిటీ (పీఈసీ) సభ్యులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆ పార్టీ ప్రచారం చేస్తున్నట్లుగా శ్రీశైలం, నాగార్జునసాగర్‌పై హక్కులను కృష్ణా బోర్డుకు దఖలు చేయలేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై విజిలెన్స్ విచారణ, శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఈ దుష్ప్రచారాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఈ కుట్ర అర్థమయ్యేలా పత్రికా సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించి వివరించాలని అన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతాల నేతలకు ఈ విషయమై ప్రత్యేక సూచనలు చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకుగాను రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలకు అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ 309 దరఖాస్తులు అందిన నేపథ్యంలో..

తరువాయి 2వ పేజీలో...



### తెలంగాణ హక్కుల కోసం ఎంత వరకైనా

# పోరాడతాం..

### భారత రాష్ట్ర సమితికి పోరాటం కొత్త కాదు

- కృష్ణా జలాల అంశంపై పోరాటంపై నేతలకు దిశానిర్దేశం
- 13న నల్గొండలో భారీ బహిరంగ సభ : కేసీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (ప్రజాకలం ప్రతినిధి):** భారత రాష్ట్ర సమితికి పోరాటం కొత్త కాదని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. కృష్ణా జలాల పరిరక్షణకు బీఆర్ఎస్ అధినేత నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. కృష్ణా జలాల అంశంపై పోరాటంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా పరిధిలోని ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబీకి అప్పగించగా.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు సంకల్పించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ

తరువాయి 2వ పేజీలో...

## దేశాభివృద్ధి కోసం

# బిజెపిని గెలిపించండి

- వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం కార్యకర్తలు సిద్ధం కావాలి
- రాష్ట్రా వ్యాప్తంగా పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

2లో





2లో

### హైదరాబాద్ మనకు లేకపోవడం వల్ల

## 1.30 లక్షల కోట్లు

# నష్టపోయాం..

- ఏపీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు

## శివబాలకృష్ణ సోదరుడు

# నవీన్ కుమార్ అరెస్ట్



### శివబాలకృష్ణ బినామీగా శివ నవీన్ కుమార్ మూడు రోజుల విచారణ అనంతరం అదుపులోకి..

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (ప్రజాకలం ప్రతినిధి):** హెచ్ఎమ్‌డీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ సోదరుడు శివ నవీన్ కుమార్ ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అతడి పేరు మీద ఉన్న ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. శివబాలకృష్ణ బినామీగా శివ నవీన్ కుమార్ ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. దాదాపుగా మూడు రోజుల పాటు విచారించిన అనంతరం శివ నవీన్ కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. కాగా ఆదాయానికి మించి ఆస్తుల సంపాదన కేసులో శివబాలకృష్ణను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. హెచ్ఎమ్‌డీఏ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన సమయంలో ఆయన భారీగా అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు అందడంతో ఏసీబీ కేసు నమోదు చేసి రంగంలోకి దిగింది. గత పన్నెండేళ్లలో శివబాలకృష్ణ ఆదాయం రూ.2.48 కోట్లు కాగా.. ఆయన ఆర్జించిన ఆస్తులు ప్రభుత్వ ధరల ప్రకారమే రూ.8.26 కోట్లుగా ఏసీబీ గుర్తించింది. శివబాలకృష్ణ ఇంట్లో రూ.84 లక్షలకు పైగా నగదు సీజ్ చేశారు. రూ.15 లక్షలు విలువ చేసే 40కి పైగా వాచ్‌లు, 20కి పైగా అత్యంత ఖరీదైన సెల్‌ఫోన్స్, ల్యాప్‌టాప్స్, గిఫ్ట్ఆర్టికల్స్ స్వాధీనం చేసుకున్నారు. రెండు కిలోల బంగారం, కోట్ల రూపాయలు ధర పలికే 75 ఎకరాల భూమి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అన్నీ కలిపి దాదాపు రూ. 300 కోట్లకు పైగా ఆస్తులు ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. శివబాలకృష్ణ హెచ్ఎండీఏలో 2018 నుంచి గతేడాది వరకు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించాడు. ప్రస్తుతం రేరా సెక్రటరీగా పనిచేస్తున్నాడు. గతంలో మున్సిపల్అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ డైరెక్టర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో భారీగా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**నేటితో ముగియనున్న కస్టడీ**

కస్టడీ విచారణలో శివబాలకృష్ణ సోదరుడు సునీల్‌కుమార్ సహా బినామీలను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. డాక్యుమెంట్లు బ్యాంక్ లావాదేవీలను వారి ముందు పెట్టి ప్రశ్నిస్తున్నారు. ఔటర్ రింగ్‌రోడ్ చుట్టూ, రీజనల్ రింగ్ రోడ్ వచ్చే చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి పరిసర ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో భూములు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. బాలకృష్ణ ఆయన కుటుంబ సభ్యులు,స్నేహితుల పేర్లతో 120 ఎకరాలకు పైగా భూముల రికార్డులను ఏసీబీ అధికారుల సీజ్ చేసినట్లు సమాచారం. బుధవారంతో కస్టడీ ముగియనున్న నేపథ్యంలో ఈ రెండు రోజుల్లో శివబాలకృష్ణకు చెందిన అక్రమాస్తుల చిట్టాను సేకరించేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## పోచంపల్లిని పూర్తిస్థాయి

# పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- మినీ ట్యాంక్ బండ్ కోసం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే.
- పోచంపల్లి చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి06, (ప్రజా కలం)** పోచంపల్లి ని పూర్తిస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో మంగళవారం టూరిజం పార్కులో వివిధ శాఖల అధికారులతో పోచంపల్లి పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్, మిషన్ భగీరథ నీటి సరఫరా పై సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో సంబంధిత పనులపై వివరణ తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఉత్తమ పర్యాటక కేంద్రంగా ఎన్నికైన పోచంపల్లిని గత ప్రభుత్వం ఏ విధంగా సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం గురి చేసిందని ఆయన అన్నారు. ఎంతో చారిత్రాత్మకం సాంప్రదాయం కలిగిన ఈ ప్రాంతాన్ని ఇప్పటికే పర్యాటకులు సందర్శిస్తున్న పూర్తిస్థాయి సౌకర్యాలు లేవని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే పోచంపల్లి పెద్ద చెరువు పూర్తిస్థాయి అభివృద్ధిలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ తీర్చిదిద్దే టందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఇందులో భాగంగా హెచ్ఎండి అధికారులతో సంబంధిత పనులు సమీక్ష నిర్వహించామని ఆయన అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల

# జిల్లాల పర్యటన..

**విజయవాడ ఫిబ్రవరి 6 (ప్రజాకలం ప్రతినిధి):** ఏపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాక వైఎస్ షర్మిల దూసుకెళ్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చే బాధ్యతను తీసుకున్న షర్మిల ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏపీలో పునర్వైభవం తీసుకువచ్చేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణను రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఒకసారి తొమ్మిది రోజుల పాటు జిల్లాల్లో షర్మిల పర్యటించి అందరిని కలుపుకుపోతూ.. కీలక నేతలను పార్టీలోకి తీసుకువచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేశారు. మరోసారి షర్మిల జిల్లాల పర్యటనకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈనెల 7 నుంచి 11 వరకు షర్మిల జిల్లాల పర్యటన

### - షెడ్యూల్ ఇదే..!

సాగనుంది. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. పలు నియోజకవర్గాల్లో రచ్చబండ కార్యక్రమాలు, బహిరంగ సభలో ఏపీసీసీ చీఫ్ పాల్గొననున్నారు.

**షర్మిల పర్యటన షెడ్యూల్ ఇదే..**

ఈ నెల 7న సాయంత్రం బాపట్ల నియోజకవర్గంలో బహిరంగ సభ
ఈ నెల 8న ఉదయం 10 గంటలకు తెనాలిలో రచ్చబండ
8న సాయంత్రం 5 గంటలకు ఉంగుటూరు నియోజకవర్గంలో బహిరంగ సభ
ఈ నెల 9న ఉదయం 10 గంటలకు కొవ్వూరు నియోజకవర్గంలో రచ్చబండ



9న సాయంత్రం 5 గంటలకు తుని నియోజకవర్గంలో బహిరంగ సభ
ఈ నెల 10న ఉదయం నర్సీపట్నం నియోజకవర్గంలో రచ్చబండ
10న సాయంత్రం 5 గంటలకు పాడేరు నియోజకవర్గంలో బహిరంగ సభ
ఈ నెల 11 న సాయంత్రం 5 గంటలకు నగరి నియోజకవర్గంలో బహిరంగ సభ

## సాగర్, శ్రీశైలంలను కేఆర్ఎంబీకి

# అప్పగించలేదు

మొదటి పేజీ తరువాయి...

వాటిని పరిశీలించి షార్ట్ లిస్ట్ చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ ఎన్నికల కమిటీ మంగళవారం గాంధీభవన్‌లో సమావేశమైంది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ వచ్చిన ప్రాంతాల్లో ఎలాగూ గెలుస్తామని అజాగ్రత్తగా ఉంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలుచుకోకపోయినా.. ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తాను గెలిచానని గుర్తు చేశారు. అదే సమయంలో ఖమ్మం లోక్‌సభ స్థానం పరిధిలో మెజారిటీ అసెంబ్లీ సీట్లు దక్కినా.. ఎంపీ సీటును దక్కించుకోలేకపోయామన్నారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలను తేలికగా తీసుకోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. కాగా, ఏయే ఎంపీ స్థానాలకు టికెట్ కోసం ఎవరెవరు దరఖాస్తులు చేసుకున్నారన్న వివరాలను పీఈసీ సమావేశంలో సభ్యులకు ఇచ్చారు. దరఖాస్తు చేసుకున్నవారికి తొలి, మలి, మూడో ప్రాధాన్యాలు నిర్ణయించేటప్పుడు గెలుపు అవకాశం, సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాధాన్యాలు, అభిప్రాయాలను సీల్డ్ కవర్‌లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి బుధవారం మధ్యాహ్నం 2 గంటల వరకు అందజేయాలన్నారు.

**సోనియాగాంధీ పోటీ చేసే చాన్స్..!**

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సిందిగా సోనియాగాంధీని కలిసి ఆహ్వానించినట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం నుంచి పోటీ చేయిద్దామని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ప్రతిపాదించారు. అయితే సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటానని సోనియాగాంధీ చెప్పారని, ఏ నియోజకవర్గం అన్నదీ నిర్ణయించలేదని రేవంత్ అన్నారు. ఈ విషయంలో కార్యకర్తలను గందరగోళానికి గురి చేయవద్దని పార్టీ నేతలకు సూచించారు. కాగా, ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలు మూడింటిలో మాదిగ సామాజిక వర్గానికి రెండు సీట్లు కేటాయించాలని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ సూచించారు. జనాభా దామాషా, ప్రస్తుత రాజకీయ పరిణామాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకోవాలన్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో మాదిగ సామాజిక వర్గానికి న్యాయం జరగలేదని, ఈసారి ఆ పరిస్థితి రానివ్వవద్దని అన్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీలో చేరికలపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో ప్రభావం చూపగల నేతలు, తటస్థులను చేర్చుకోవడంపై దృష్టి సారించాలన్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ హరీశ్ చౌదరి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దీపాదాస్ మున్షీ, హరీష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మనకు లేకపోవడం వల్ల

## 1.30 లక్షల కోట్లు

# నష్టపోయాం..

### - ఏపీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు



అమరావతి, ఫిబ్రవరి 6 (ప్రజాకలం ప్రతినిధి):

హైదరాబాద్ నగరం తమకు లేకపోవడం వల్ల పదేండ్లలో రూ. 1.30 లక్షల కోట్లు నష్టపోయామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. పవర్ హౌస్ లాంటి నగరం తమకు లేకపోవడం వల్లనే వైజాగ్‌పై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నామని తెలిపారు. ఏపీ అసెంబ్లీలో మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సీఎం జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విభజనతో పాటు ప్రత్యేక హోదా, రాజధాని అంశాలపై ఏపీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏండ్లు కలిసికట్టుగా ఉండి హైదరాబాద్ నగరాన్ని నిర్మించుకున్నామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. అది ఆర్థికపరంగా ఒక పవర్ హౌస్ లాంటిది అని చెప్పారు. ప్రతి రాష్ట్రానికి ఒక ఎకనామిక్ పవర్ హౌస్ ఉండాలని అన్నారు. ప్రతి రాష్ట్రానికి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలు ఉండాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలకు పవర్ హౌస్ లాంటి మహానగరాలు లేకపోతే రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు ఎప్పటికీ పెరగవని అన్నారు. హైదరాబాద్ నగరం తమతో లేకపోవడం వల్ల భారీగా ఆదాయం నష్టపోవాల్సి వచ్చిందని తెలిపారు. అందుకే అలాంటి ఓ నగరంగా విశాఖపట్నం మారాలని మాటిమాటికి అంటున్నానని తెలిపారు. వైజాగ్‌పై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నామని తెలిపారు. విభజన కారణంగా హైదరాబాద్ లేకపోవడంతో ఆదాయాల పరంగా ఏటా 13వేల కోట్లు నష్టపోయామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. ఒకవేళ ఏటా రూ. 13 వేల కోట్లు వచ్చే అవకాశం ఉండి ఉంటే.. దాదాపు పదేండ్లలో 1.30 లక్షల కోట్ల అదనపు ఆదాయం తమ దగ్గర ఉండేదని పేర్కొన్నారు. లక్షా ముప్పై వేల కోట్ల రూపాయల ఆదాయం ఉండి ఉంటే.. రాష్ట్రంలో ఎన్నెన్నో చేసే అవకాశం ఉండేదని అభిప్రాయపడ్డారు. కానీ అన్యాయంగా ఆ వెసులుబాటును మన దగ్గర నుంచి తీసేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడగొట్టడమే కాదు.. ప్రత్యేక హోదా అంశాన్ని కనీసం చట్టంలో కూడా చేర్చలేదని అన్నారు. చట్టంలో ఈ విషయాన్ని పేర్కొని ఉంటే కోర్టుకు వెళ్లి అయినా ప్రత్యేక హోదా తెచ్చుకునేవాళ్లమని స్పష్టం చేశారు. ఇలా రాష్ట్రాన్ని విభజించడమే కాకుండా.. ప్రత్యేక హోదాను చట్టంలో చేర్చకపోవడంతో చాలా నష్టపోవాల్సి వస్తుందని జగన్ అన్నారు. ఈ కారణంగానే మనపై ఆధారపడే ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే తప్ప.. ప్రత్యేక హోదా దక్కడం ఎండమావిగానే కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. అందుకే కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా కూడా స్పష్టమైన మెజారిటీ రావద్దని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కనీసం మన సపోర్టుపై ఆధారపడే ప్రభుత్వం వస్తే అయినా రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కుతుందేమోనని ఆశగా ఉందన్నారు.

## తెలంగాణ హక్కుల కోసం ఎంత వరకైనా

# పోరాడతాం..

మొదటి పేజీ తరువాయి...

విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధిని తీసుకుపోయేలా ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ ఇందులో భాగంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా నదీజలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలదన్నారు. తెలంగాణ ఉద్యమకారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీకి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించిందని.. కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేఖ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు. ప్రజాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతామని బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు.

## పోచంపల్లిని పూర్తిస్థాయి

# పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా


మొదటి పేజీ తరువాయి...

అలాగే చెరువు చుట్టూ రింగ్ రోడ్డు తోపాటు చెరువు పక్క నుండి జూలూరుకి వెళ్లే విధంగా రహదారుని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. సుందరీకరణలో భాగంగా బతుకమ్మ ఘాటుతోపాటు చెరువులో వినోబాభావేతో పాటు ప్రథమ భూదాత వెదిరే రామచంద్రారెడ్డి, కొండ లక్ష్మణ్ బాబుజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నామని ఆయన అన్నారు. అలాగే మండలంలోని జలాల్ పురం గ్రామంలోని లేక్ వ్యూ పార్క్ లో అభివృద్ధి తోపాటు ఆ చెరువులో మినీ వంతెన నిర్మించేందుకు ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేసి సంబంధిత అధికారుల త్వరలో పనుల మంజూరు కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. మూసి కాలుష్యంతో ఈ ప్రాంతం ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతో గొప్పలు చెప్పి 45 వేల కోట్లు ఖర్చు చేసి ప్రతి ఇంటికి కృష్ణ నీరు తాగిపిస్తానని మభ్యపెట్టి మోసగించిన టిఆర్ఎస్ ప్రభుత్వం మండలంలో ఇప్పటివరకు 70 శాతం పైగా మిషన్ భగీరథ నల్లలు కలెక్షన్లు లేవని విమర్శించారు. పోచంపల్లి మండలానికి ప్రతిరోజు 10 లక్షల లీటర్ల కృష్ణ వాటర్ సరఫరా కావలసి ఉండగా ఎన్నో సంవత్సరాలుగా అది కేవలం నాలుగు లక్షలు కూడా లేదని ఆయన అన్నారు. వచ్చిన నీళ్లలో సగానికి పైగా కంపెనీలు వాడుకుంటుందని మాజీ ఎమ్మెల్యే దీనిపై ఏమి చేశాడని ఆయన ప్రశ్నించారు. ఇంట్లోకి వస్తున్న వాటర్ కూడా ప్రత్యేక లైన్ లేకపోవడం బోర్ వాటర్ లో ఈ నీరు కలవడం ద్వారా ప్రజలకు అది ఏవిధంగా ఉపయోగపడడం లేదని ఆయన అన్నారు. దీనికోసం అధికారులను అడిగి అన్ని వివరాలు సేకరించి మండలంలో ప్రతి ఇంటికి కృష్ణ వాటర్ వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి త్వరలోనే నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజా రంజక పాలనఅందించే లక్ష్యంగా పనిచేస్తున్నామని దానికి అనుగుణంగా పోచంపల్లి పట్టణ పూర్తిస్థాయి అభివృద్ధి పరిచి సుందరీకరణ లక్ష్యంగా పనిచేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతకలింగస్వామి,హెచ్ఎండి ఫాస్ట్ రేంజ్ డీఈ అప్రోస్, ఇరిగేషన్ డిఈ దీన్ దయాల్, ఇరిగేషన్ ఇంత్రో డి . రవి, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఎమ్మార్వో వీరాభాయి, ఎంపీడీవో బాలశంకర్, పబ్లిక్ హెల్త్ డి మనోహరి, పి ఆర్ ఈ వెంకటేష్, ఎలక్ట్రికల్ ఏఈ క్రాంతి, కౌన్సిలర్లు భోగ భానుమతి విష్ణు, మోటో రజిత రాజు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్,మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్, మర్రి నరసింహారెడ్డి, పాక మల్లేష్ యాదవ్, భారత లవ కుమార్, సామ మోహన్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్ , బండారు ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి కోసం

# బిజెపిని గెలిపించండి

- వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం కార్యకర్తలు సిద్ధం కావాలి
-రాష్ట్ర వ్యాప్తంగా పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి
రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి



మహేశ్వరం ఫిబ్రవరి 06, (ప్రజా కలం)

దేశాభివృద్ధి కోసం బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేంద్రమంత్రి రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం అమీర్పేట గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెకు పోదాం కార్యక్రమం ప్రారంభించామని కిషన్ రెడ్డి అన్నారు. భూతు స్థాయి కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయకత్వం అంత కూడా పల్లెల్లో ఉండాలని నిర్ణయం తీసుకున్నారుకేంద్ర స్థాయి నుండి రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు గ్రామాలలో కి వెళ్లి పోలింగ్ భూతు స్థాయి కార్యకర్తల ను ,పొదుపు సంఘాల మహిళలను కార్యకర్తలను ప్రత్యక్షగా కలిసి వారితో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు రాజకీయ పరిణామాలు అర్థం చేసుకొని వారిని మొటివేటు చేటు చర్చించాలని అన్నారు. కార్యకర్తల లోటు పాట్లను చర్చించి రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావడం లాంటి విషయాలు చర్చించాలని అన్నారు. దేశాన్ని అభివృద్ధి కోసం మహిళల సాదరిక ,దేశ శాంతి భద్రతల కోసం కూడా అనేక సంస్కరణలు తీసుకవచ్చి శాంతి భద్రతల కాపడమన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా రోడ్లు నిర్మించమన్నారు 9 ఏండ్ల పరిపాలనలో మోడీ 2 వేల కిలోమీటర్ల రోడ్లనుండి 5 వేల కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల ను నిర్మించమన్నారు 500 సంవత్సరాల నాటి కళ రామమందిరం నిర్మించాము ,ఆర్టికల్ 370 ఎత్తి వేయడంతో జమ్మూ కశ్మీర్ లోశాంతి ప్రగతి నెలకొంది ఇవేకాకుండా దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.నిన్న పార్లమెంట్ లో మోడీ మాట్లాడారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయ పతాకం ఎగుర వేయాలన్నారు. ప్రతిపక్షలా నోరు మూయించడం జరిగింది. ఈ రోజు మన ప్రభుత్వం ను అవినీతి, అసమర్థత ,కుటుంబ ప్రభుత్వం అని కీలు బొమ్మ ప్రభుత్వం అని అనరు ఎందుకంటే మన ప్రభుత్వం ను వ్రేలు చూపించే విధంగా మన బీజేపీ ప్రభుత్వం కాదని అన్నారు. ముస్లిం మహిళలపై త్రిబుల్ తాలాక్ ఉండేది అలాంటి మహిళలు కూడా బీజేపీ ప్రభుత్వం కె ఓటు వేస్తున్నారంటే బీజేపీ ప్రభుత్వం శాంతి భద్రతల ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మాధవచారి,పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి,కదారి జంగయ్య దేవేందర్ రెడ్డి, మిద్ది సుదర్శన్ రెడ్డి, పాపయ్య గౌడ్, కొలను శంకర్ రెడ్డి, మహేశ్వర్ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల మెప్పు పొందిన వ్యక్తి కర్పూరి ఠాకూర్



మెట్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజాకలం ప్రతినిధి) :అన్ని వర్గాల మెప్పు పొందిన వ్యక్తి కర్పూరి ఠాకూర్ అని మెట్పల్లి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు చిట్యాల సత్యనారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కుల బాంధవుడు దివంగత కర్పూరి ఠాకూర్ బీహార్ కు భారత రత్న అవార్డు ప్రకటించడం పట్ల మెట్పల్లి నాయి బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కర్పూరి ఠాకూర్ ఫోటోకు పూలమాల వేసి హర్షం వ్యక్తం చేశారు. సంఘ అధ్యక్షులు చిట్యాల సత్యనారాయణ మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సార్లు పరిపాలన చేసిన వ్యక్తి అని తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు గ్రహీతగా ప్రకటించడం నాయి బ్రాహ్మణ తరపున హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ఫ్లెక్సీ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా ఆయనకు నివాళులు అర్పించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి ఆయన సేవలనుగుర్తించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిట్యాల సత్యనారాయణ, పసునూరి రాజారాం, శ్రావణ్ కుమార్, రాచకొండ భూమయ్య, శంకర్, చింతకుంట లింగం, చిట్యాల చంద్రయ్య ,చిట్యాల శంకర్, నడికూడా నడిపి సాయన్న, సమ్మెట రాజేశ్వర్, గంగాధర్, వెల్లుల్ల సంతోష్ పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్లకు అన్ని విధాలుగా అండగా ఉంటా..

### - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి (కోరుట్ల) ఫిబ్రవరి 6:( ప్రజా కలం ప్రతినిధి)సీనియర్ సిటీజేన్లకు అన్ని విధాలుగా అండగా ఉంటానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యలయమును ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం అసోసియేషన్ 2024 సంవత్సరం డైరీలు, క్యాలెండర్లను ,,సీనియర్ సిటిజెన్ల పిలుపు అనే ప్రత్యేక పత్రికలను ,ఎమ్మెల్యే సంజయ్ ఆవిష్కరించారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు,కౌన్సెలింగ్ అధికారి పబ్బా శివానందం ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా,డివిజన్,మండల,పట్టణ,గ్రామాల ప్రతినిధులు కోరుట్ల ఎమ్మెల్యే ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు . వివరించారు.. .ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి దశ,మలి దశ ఉద్యమాల్లో కేసీఆర్ తో వెంట నడిచిన సీనియర్ సిటిజెన్లకు తన తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తన పదవీకాలంలో అన్నివిధాలా అండగా ఉన్నారన్నారు.తాను సైతం సీనియర్ సిటీజేన్స్ ఏ సహాయం కోరినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఆదుకుంటామన్నారు.సీనియర్ సిటీజేన్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ను,కోరుట్ల డివిజన్ ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి జి.రాజ్ మోహన్,ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్ ,కోశాధికారి ఎన్ . లక్ష్మీ నారాయణ,కతలాపూర్ మండల అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,మేడిపల్లి మండల అధ్యక్షుడు ఒద్దినేని గోవర్ధన్ రావు, జిల్లా,డివిజన్ నాయకులు రాజయ్య,లక్ష్మీ కాంతం, ,,డివిజన్,మండలాల,పట్టణ , ప్రతినిధులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన విద్యార్థులు

మెట్ పల్లి, ఫిబ్రవరి 06 (ప్రజాకలం ప్రతినిధి) : ప్రభుత్వ జూనియర్ కళాశాల డివిజన్ స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు గత బుధవారం నిర్వహించన రెండవ పది టాలెంట్ పరీక్ష ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఈ పరీక్ష కు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి సుమారు 600 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విభాగం నుండి ప్రథమ బహుమతి చిట్టాపూర్ మెట్ల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన వ్యగ్యారపు అంజన, ద్వితీయ బహుమతి మొగిలిపేట పాఠశాలకు చెందిన రహియా సాధించారని ప్రైవేటు పాఠశాలల విభాగం నుండి, ప్రథమ బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మెట్పల్లి కి చెందిన వెల్లుల్ల నమ్రత, ద్వితీయ బహుమతి శ్రీ చక్ర స్పేస్ స్కూల్ మెట్టుపల్లి కి చెందిన తాటి పెల్లి రిత్విక ఎంపికైనట్లుగా ప్రకటించారు. శృతి, మహంతి, రంజిత్, అర్షియ, మధు లకు కన్సొలేషన్ బహుమతులను ప్రకటించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ టాలెంట్ పరీక్ష పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సువర్ణ అవకాశంగా తోడ్పడుతుందని,విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈ పరీక్షలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు, పాఠశాలల యాజమాన్యాలకు, ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కళాశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ టాలెంట్ పరీక్షలో ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్న విద్యార్థులకు ఈనెల 9 న శుక్రవారం జరగబోయే కళాశాల వార్షికోత్సవంలో బహుమతులు ప్రధానం చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, సిబ్బంది వెల్లడించారు.

### ప్రభుత్వ పాఠశాలల విభాగం

ప్రథమ బహుమతి



VEGYARAPU ANJANA
MAHATHMA JYOTHI BHAPULE RESIDENTIAL SCHOOL-CHITTAPUR-METLA

ద్వితీయ బహుమతి



SK.RAHIYA
ZPHS-MOGILIPET

### ప్రైవేటు పాఠశాలల విభాగం

ప్రథమ బహుమతి



VELLULLA NAMRATHA
KRISHNAVENI TALENT SCHOOL. METPALLY

ద్వితీయ బహుమతి



KATIPELLY RITHWIKA
SRI CHAKRA SPAES SCHOOL. METPALLY

## రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించండి

### కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన కాలనీవాసులు



మెట్ పల్లి, (కోరుట్ల) ఫిబ్రవరి 06 (ప్రజాకలం ప్రతినిధి) :కోరుట్ల పట్టణ 29వ వార్డు ఎల్ఐసి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి మిషన్ భగీరథ పైప్లైన్ కోసం తవ్విన తవ్వకాల్లో రోడ్డు పూర్తిగా ధ్వంసమైపోయి టూ వీలర్ కూడా ఆ రోడ్డు గుండా వెళ్లలేని పరిస్థితి ఉంది దీనివలన ఎల్ఐసి కాలనీవాసులు అలాగే అదే ప్రాంతంలో పలు ఆసుపత్రులకు వచ్చిపోయే రోగులకు చాలా ఇబ్బందికరంగా మారింది కావున వెంటనే ఇట్టి రోడ్డు మరమ్మతులు చేపట్టి కాలనీవాసుల ఆసుపత్రులకు వచ్చి పోయే రోగుల ఇబ్బందులు తొలగించాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు బీసీ సంక్షేమ శాఖ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణతో కలిసి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాచకొండ చందు లక్ష్మణ్ సత్యం సాయి క్యాతం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## బాల్క సుమన్ పై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



గొల్లపల్లి( ఫిబ్రవరి 6ప్రజ కలం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానపరుస్తూ బూతు పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా గొల్లపల్లి మండల సబ్ సబ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సరసాని తిరుపతిరెడ్డి చెవుల మద్ది విక్రమ్ సుద్దాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## రిజిస్టర్డ్ యువజన,క్రీడా సంఘాలు లెటర్ హెడ్స్ సమర్పించాలి

### - జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ.సురేష్

పెద్దపల్లి,ఫిబ్రవరి 06:(ప్రజా కలం ప్రతినిధి)జిల్లాలోని రిజిస్టర్డ్ యువజన సంఘాలు,క్రీడా సంఘాలు తమ వివరాలను తెలుపుతూ లెటర్ హెడ్ లను ఫిబ్రవరి 11 లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 225 నందు గల తమ కార్యాలయంలో అందజేయాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ



ఓదెల,ఫిబ్రవరి 06:(ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నంద కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఎమ్మెల్యే విజయ రమణారావు మీద ఉన్న అభిమానంతో విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ 50 కిలోల బియ్యాన్ని ఆ కుటుంబానికి మంగళవారం అందజేశారు.అడగగానే స్పందించన విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ కు ఆ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల రామ్,ఉప్పుల ప్రశాంత్, కర్ర శ్రీధర్,తిప్పరపు ప్రభాకర్,అభిలాష్,కదశి ప్రశాంత్, సదానందం,రాజకోమురయ్య, చెంద్రమౌళి,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బి ఆర్ ఎస్ పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత

వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఫిబ్రవరి 6 / ప్రజా కలం న్యూస్ :
బి ఆర్ ఎస్ పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత పార్టీలో చేరారు కాంగ్రెస్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సంస్థాగత కేసీ వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బి ఆర్ ఎస్ పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ మరియు మన్నే జివన్ రెడ్డి తదితరులు.ఎమ్ . ఎం దేవన్న యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్..



## మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 15 వరకు పొడిగింపు

### - జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్

### - 5వ తరగతి,ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

పెద్దపల్లి,ఫిబ్రవరి 06:(ప్రజా కలం ప్రతినిధి)మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగించడం జరిగిందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 5 వ తరగతి,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు,అలాగే 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాల



ని,ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్,జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్,కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో),సెల్ నంబరు,నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి,జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి,పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సిపాళ్లను ( పెద్దపల్లి గర్ల్స్ స్కూల్-7331170848,పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ-9603313883,రామగుండం బాలుర స్కూల్-7331170845, రామ గుండం బాలుర కాలేజీ-9948978628,మంథని గర్ల్స్ స్కూల్ -7995057944,మంథని గర్ల్స్ కాలేజీ-7995057944 నందు సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర ఎంతో కీలకం

### ఎంపీపీ నూనేటి సంపత్ - ఎంపీడీవో రామ్మోహన్ చారి

కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 06:(ప్రజా కలం ప్రతినిధి) గ్రామాఅభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచ్ సేవలు మరువలేనివని ఎంపీపీ నూనేటి సంపత్,ఎంపీడీవో రామ్మోహన్ చారి అన్నారు.సర్పంచుల పదవీకాలం ముగియడంతో మంగళవారం మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దాసరి నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో సర్పంచ్ దాసరి నవలోక తో పాటు పాలక మండలిని అధికారులు,గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన సేవలు అభినందనీయ మన్నారు.గ్రామాల్లో ప్రకృతి వనాలు,వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.నిస్వార్థంతో సేవలందించిన ప్రజాప్రతినిధులుగా సర్పంచులు చిరస్థాయిగా ప్రజలకు గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు.కరోనా వంటి కష్టకాలంలో వారు గ్రామానికి అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్ర



మంలో తహసిల్దార్ జాహెద్ పాషా,ఎంపీఓ గోవర్ధన్,డిప్యూటీ తాసిల్దార్ ధీరజ్ కుమార్,ఆర్ఐ. ఉదయశ్రీ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్,ఎం.ఎల్.హెచ్.పి.సౌమ్య ప్రియ,ఎ.ఎన్.ఎం వాణి సునంద,శ్రీనివాస్, తిరుపతి, రాజేందర్, లక్ష్మణ్, సదయ్య, రాజు,నవీన్ సన్నీ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్ కోసం దీక్ష చేపట్టిన యువకుడు




బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం లోని మద్దునూర్ గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు రాయిల్ల రవి కుమార్ మంగళవారం రోజునా ధర్మపురి పట్టణ కేంద్రంలో గల స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద విజ్ఞప్తి దీక్ష కార్యక్రమం చేపట్టాడు. ఈ సందర్భంలో ఆయనకు యంఆర్పీయస్ నాయకులు పూల మాల వేసి ఘనంగా దీక్షను ప్రారంభించారు. సీనియర్ బీజేపీ నాయకుడు రాయిల్ల రవి కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో అనేక సంవత్సరాలుగా క్రియా శీలకంగా పని చేస్తున్నటువంటి రాయిల్ల రవి కుమార్ అనే నాకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ నుండి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి అనే ఉద్దేశ్యంతో ఇట్టి విజ్ఞప్తి దీక్షను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. 2013వ సంవత్సరంలో ధర్మపురి నుండి జమ్ము కాశ్మీర్ వరకు, 2019వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా లలో భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ఎన్నిక అయి అటు కేంద్రంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి రావాలి అని సైకిల్ యాత్ర చేపట్టాను అని భారత దేశాన్ని ప్రపంచం లోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్ళినటువంటి మహానుభావుడు కారణజన్ముడు నరేంద్ర మోడీ మాత్రమే అని ఈ సమాజంలో ఉండే అన్ని వర్గాల వారికి అవకాశం ఇచ్చినటువంటి వ్యక్తులు ఆయన మంత్రి మండలిలో కూడా అనేకమైనటువంటి బడుగు బలహీన వర్గాల వారికి అవకాశం ఇచ్చినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి నరేంద్ర మోడీ అని అలాంటి వ్యక్తి నేతృత్వంలో నాలాంటి నిరుపేద షెడ్యూల్ కులా లలో పేద కుటుంబం నుండి వచ్చిన నాలాంటి బడుగు బలహీన వర్గాల వ్యక్తిగా తనకు అవకాశం కల్పించాలి అని వారికి విజ్ఞప్తి చేస్తున్నా అని ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి తన సందేశాన్ని ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, చందోలి శ్రీనివాస్, యంఆర్పీయస్ మండల అధ్యక్షుడు, పలువురు యంఆర్పీయస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలతో అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

### బంగారు నగలు,రూ.1లక్ష 40వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్ లను స్వాధీనం

పెద్దపల్లి,ఫిబ్రవరి06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) వాహనాల్లో సంచరిస్తూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి చాకచక్యంగా చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలను పెద్దపల్లి పోలీసులు అరెస్టు చేశారు.మంగళవారం పెద్దపల్లి సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కృష్ణ నిందితుల వివరాలను వెల్లడించారు.పెద్దపల్లి పట్టణం టీచర్స్ కాలనీలో తాళం వేసిన ఉన్న ఎర్రవెల్లి ప్రభాకర్ రావు ఇంట్లో జనవరి 31న చోరీకి పాల్పడిన ముఠాను అరెస్టు చేసినట్లు పెద్దపల్లి సీఐ ఆర్.కృష్ణ పేర్కొన్నారు.ఏసీపీ ఎడ్ల మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సీఐ కృష్ణ,ధర్మారం ఎస్సై సత్యనారాయణ,బసంత్ నగర్ ఎస్సై వెంకటేష్,పెద్దపల్లి ఎస్సై మల్లేష్ లతో కలిసి విచారణ చేపట్టి రంగారెడ్డి జిల్లా కుతుబుల్లాపూర్ కు చెందిన మనిగండ్ల విజయకుమార్,భూపాలపల్లి జిల్లా మొగలపల్లి మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన పూరి రాజు సమ్మయ్య లను సీసీ పుటేజీల ఆధారంగా గుర్తించి వారిని పట్టుకుని వారి వద్ద నుండి భంగారు నగలు,రూ.1లక్ష 40వేల నగదు,ఒక




ద్విచక్ర వాహనం,మూడు సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకొని రిమాండుకు తరిలించినట్లు పేర్కొన్నారు.ఈ కేసును ఏసీపీ ఎడ్ల మహేష్ ఆధ్వర్యంలో చాకచక్యంగా చేదించిన పెద్దపల్లి సీఐ కృష్ణ,పెద్దపల్లి,ధర్మారం,బసంతనగర్ ఎస్సలు మల్లేష్,సత్యనారాయణ,వెంకటేష్,క్రైం టీమ్ సిబ్బంది ప్రభాకర్,రాజు,శివ లను పెద్దపల్లి డీసీపీ అభినందించారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా...



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి/ ఫిబ్రవరి 6/ ప్రజా కలం న్యూస్:
మంగళవారం వనపర్తి లోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాను చేస్తూ బాల్క సుమన్ యొక్క దిష్టిబొమ్మని దగ్ధం చేసి చెప్పుల దండ వేసి చెప్పులతో కొట్టి ఇలాంటి దృశ్చర్యలకు పాల్పడితే ఖబర్దార్ ప్రత్యక్షంగా వెతికి మరి చెప్పుల దండ వేసి తంతం అని హెచ్చరించడం జరిగింది. పట్టణ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఇలాంటి మాటలు సరికాదు అని దళిత నాయకుడు కాబట్టి దళితుల మీద మాకు అభిమానం ప్రేమ గౌరవం ఉన్నందున దళితుల గౌరవాన్ని నీవు అగౌరవ పరుస్తున్న సుమన్ కాబట్టి నీవు దళితుడవై ఉండి ఒక దొరకు ఊడిగం చేస్తూ బానిస వై పోయినవ్ కాబట్టి నువ్వు ఏం చేసినా సరిపోదు ఒకసారి నీ బతుకును గుర్తుకు తెచ్చుకో బిడ్డ నీవు ఓయూలో ఏం దంధలు చేసినావు అన్ని మాకు తెలుసు కాబట్టి సంస్కారం ఉన్న వ్యక్తులం కాబట్టి సంస్కారంగా మాట్లాడుతున్నాం. మరొకసారి రేవంత్ రెడ్డి పైన గాని కాంగ్రెస్ ప్రభుత్వం పైన గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే దళిత సమాజమే నిన్ను నడిరోడ్డు మీద బట్టలిప్పి...... గుర్తు పెట్టుకో ఖబడ్దార్. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ వనపర్తి సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్లు బాపనపల్లి వెంకటేష్, బ్రహ్మం, విభూది నారాయణ, చీర్ల సత్యం సాగర్, మధు గౌడ్,యాది, ఎరుపుల రవికుమార్ యాదవ్,ముఖ్య నాయకులు:ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాళ్లే నాయక్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ గంధం కృష్ణబాబు ఓయూ ఉద్యమ కారుడు ఎం పురుషోత్తం మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, దేవన్న నాయుడు, జి జె శ్రీనివాసులు, చీర్ల గోపాల్,రంజిత్ కుమార్, ప్రకాష్ రెడ్డి, అరుణ్ చాణిక్య కూరగాయల రవి మండల నాయకులు రఘుపతిరావు రాజు విజయ్ వెంకటేష్ అర్జున్ శ్రీనివాసులు నరేందర్ నరేష్ కుర్మయ్య శాంతన్ కృష్ణ సూరి అంజి కుమార్ చింతల బాబు ఆర్ బి రవి సాగర్ కార్తీక్ ఈశ్వర్ గౌడ్ చీర రమేష్ చిర్ల అంజి సాగర్ శశాంక్ సాగర్ వినయ్ కుమార్ వాసిన్ ఇమ్రాన్ భాస్కర్ రియాజ్ ఓవర్ జిమెయిల్ యాసీన్ సోహెల్ మహేష్ యాదవ్ చుక్క ఆకాష్ బోయ్య మురళి వీరపోగు శ్రీనివాస్ చంద్రయ్య రాములు అంజి పజిల్ ఎస్ మౌలాలి లతీఫ్ ర్యాలీ కందికోట శీను సురేష్ కుమార్ మరియు తదితరులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు...

## బీటెక్ చదువుతున్న విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి/ ఫిబ్రవరి 6/ ప్రజా కలం న్యూస్ :
మంగళవారం వనపర్తి పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్య ఆర్థిక సహాయం కొరకు. 1.వ మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ఉద్యమకారుడు మండ్ల దేవన్న నాయుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి రాయి గడ్డ చెందిన నాగులపల్లి కృష్ణ వారి కుమార్తె. సుప్రజ. బీటెక్ పై చదువులకు ఆర్థిక సహాయం కొరకు, వెంటనే ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘ రెడ్డి స్పందించి సుప్రజ వారి వివరాలు అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం . ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి ఆర్ ఓ కేబి నాయుడు ద్వారా అందించారు వారు మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని ప్రతి పేద విద్యార్థి చదువుల్లో ఉన్నత స్థాయికి చేరాలని, అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని తెలియజేస్తూ విద్యను మించిన ఆస్తి లేదన్నారు. నగదు దానం చేస్తే తగ్గి పోవచ్చు కానీ విద్యా దానం చేస్తే ఎంతో మంది జీవితాలను వెలిగిస్తుందని, విద్యకు ఆర్థిక స్తోమత అడ్డు కాకుడదనే ఉద్దేశంతో బాలిక చదువులకై సహాయం అందించారు ఈ ఈ సందర్భంగా ఒకటవ వార్డు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేలకు తెలిపారు కార్యక్రమంలో... కాంగ్రెస్ నాయకులు. మండ్ల దేవన్న నాయుడు. జెటి నరేష్. నాగులపల్లి రాము. మోహన్ రాజ్. ఏటీఎం మహేష్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మన ఊరు మనబడి పనులల్లో వేగం పెంచాలి

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి / ఫిబ్రవరి 6 / ప్రజా కలం న్యూస్ :నియోజకవర్గం పరిధిలో మన ఊరు మనబడి లో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులు ఆదేశించారు.మంగళవారం ఎమ్మెల్యే తన నివాసంలో అధికారులతో మాట్లాడారు.నిధులు మంజూరై ఉన్నా నిర్మాణాలలో జాప్యం ఎందుకు జరుగుతుందని ఆయన అధికారులను ప్రశ్నించారు.నిధులు మంజూరైన ప్రతి పనిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకుసూచించారు.పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కోసం మంజూరు అయిన SDF నిధుల సద్వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు.ఈ సమీక్షలో EWADC రాంచందర్,డి ఈ,శ్రీనివాసులు పాల్గొన్నారు.



# ప్రజాకలం

బుధవారం, ఫిబ్రవరి 7, 2024

## క్యాంపులకు కేరాఫ్ అడ్రస్

క్యాంపు రాజకీయాలకు హైదరాబాద్ వేదికగా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఏదైనా రాజకీయ అనిశ్చితి ఏర్పడితే ఏఐసీసీ హైదరాబాద్‌ను సురక్షిత ప్రాంతంగా ఎంచుకుంటుంది. ఆదివారం సాయంత్రం ఝార్ఖండ్ ఎమ్మెల్యేలు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రాంచీకి వెళ్లగానే, బిహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నగరానికి తరలించింది. గతంలో (1984 ఆగస్టు) ఎన్‌టి రామారావు గుండె చికిత్స కోసం అమెరికా వెళ్ళగా కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను గద్దె దించి నాదెండ్ల భాస్కర్ రావును ముఖ్యమంత్రిని చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని పొడిచి చంపిన ఉదంతం తెలిసిందే. ఆ జుగుప్సాకరమైన ఉదంతం అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రామ్ లాల్ మహాశయుని దర్శకత్వం లో జరిగింది. ఆ తర్వాత సంభవించిన పరిణామాల్లో ఎన్‌టిఆర్ తన పార్టీ శాసన సభ్యులను కర్నాటకకు తీసుకెళ్లి అక్కడి రిసార్టుల్లో దాచి ఉంచడమూ ఎరుకే. కేంద్రంలోని పాలక పక్షాల బాహాటమైన వెన్నుదన్నుతో రాష్ట్రాల్లో ప్రజల తీర్పుకి పట్టపగలే తూట్లు పొడిచే నిర్వాకం మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో అధికార శివసేనను చీల్చి శాసన సభ్యులను గుజరాత్‌కు, అసోమ్‌కు తీసుకుపోయి దాచిపెట్టిన సందర్భంలో మరింత రక్తి గట్టింది. ఇప్పుడు ఇదే రిసార్ట్ రాజకీయం జార్ఖండ్, బీహార్‌లలో చోటు చేసుకొన్నది. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ 8 ఎకరాల భూమిని తన పేరిట అక్రమంగా బదలాయింప జేసుకొన్నాడన్న ఆరోపణపై దర్యాప్తు చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ (ఇడి) ఆయనను పెట్టిన ముప్పుతిప్పలు కళ్ళ ముందున్నవే. చివరికి ఆయన రాజీనామా చేసేలా చేసి అరెస్టు చేసేంత వరకు నిద్రపోలేదు. హేమంత్ రాజీనామా తర్వాత అధికార కూటమి అసెంబ్లీలో స్పష్టమైన మెజారిటీ కలిగినప్పటికీ చంపయ్ సోరెన్ చేత ప్రమాణ స్వీకారం చేయించడానికి గవర్నర్ ఒక రోజు ఆలస్యం చేశారు. దానితో పాలక కూటమి బలపరీక్ష జరిగే వరకు తన ఎంఎల్‌ఎలను హైదరాబాద్‌లో దాచి ఉంచక తప్పలేదు. బీహార్‌లో నితీశ్ కుమార్ మళ్ళీ మరొక్కసారి రాజకీయ విధేయతను మార్చుకొని మహాఘట్‌బంధన్ నుంచి ఎన్‌డిఎ కూటమికి ఫిరాయించిన పిమ్మట వెనువెంటనే ఆయన చేత తిరిగి ప్రమాణ స్వీకారం చేయించి ఆయన కొత్త ప్రభుత్వ బలపరీక్ష తేదీని దూరం దూరం జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ఆర్‌జెడి కూటమిలోని కాంగ్రెస్ శాసన సభ్యులను కాపాడుకోడం కోసం హైదరాబాద్ రిసార్టుల్లో ఉంచారు. ప్రజల తీర్పును జుట్టు పట్టుకొని రిసార్టులకు ఈడ్చే ఈ దౌర్భాగ్యం కూడా భారత స్వాతంత్ర్య శతాబ్ది 2047 వరకూ కొనసాగి వికసిత్ భారత్ అంటే అదేనని ఇల్లెక్కి చాటడం ఖాయమనిపిస్తున్నది. లేక పాకిస్తాన్‌లో ఎన్నికల సందర్భంగా ఇమ్రాన్ ఖాన్ మద్దతుదార్లను సైన్యం ఆదేశాలతో పోలీసులే హింసలకు గురిచేస్తున్న మాదిరిగా మన దేశంలో కూడా అప్పటి కేంద్ర పాలక పక్షం గవర్నర్ల ద్వారా ముఖ్యమంత్రులను మార్పించే విధానం శాసనబద్ధం అవుతుందేమో! హేమంత్ సోరెన్ అన్నట్టు పార్లమెంటు సభ్యులను, రాష్ట్రపతులను సైతం ఇడి చేత అరెస్టు చేయించే రోజులు దాపురిస్తాయేమో, ప్రజాస్వామ్య భవనాన్ని కూల్చడం ప్రారంభించిన తర్వాత అది ఒక చోట ఆగుతుందా? జార్ఖండ్ అసెంబ్లీలో సోమవారం నాడు జరిగిన విశ్వాస పరీక్షలో కొత్త ముఖ్యమంత్రి పంచయ్ సోరెన్ ప్రభుత్వానికి అనుకూలంగా 47 మంది, వ్యతిరేకంగా 29 మంది శాసన సభ్యులు ఓటు వేశారు. ఒక ఇండిపెండెంటు సభ్యుడు ఓటింగ్‌లో పాల్గొన లేదు. మొత్తం శాసన సభ బలం 81. బలపరీక్ష ఘట్టం పాలక కూటమికి హేమంత్ సోరెన్ పట్ల గల విధేయతను చాటింది. ముఖ్యమంత్రి చంపయ్ విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చేసిన ప్రసంగాన్ని 'హేమంత్ సోరెన్ తమకు దన్నుగా ఉంటే చాలు ధైర్యంగా ముందుకు పోతాం అని, హేమంత్ ప్రభుత్వం రెండో భాగానికి నాయకత్వం వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రాన్ని అస్థిర పరచాలనే కుట్రను తమ ఐక్యత భగ్నం చేసిందని పంచయ్ సోరెన్ లీ లో ప్రకటించారు. తనపై ఆరోపణలను రుజువు చేస్తే జార్ఖండ్‌ను విడిచిపెడతానని మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సవాలు చేశారు. రాజ్ భవన్ ప్రోద్బలంతోనే ఒక ముఖ్యమంత్రిని ఇలా అరెస్టు చేశారని, గిరిజనులను బిజెపి అంటరానివారుగా చూస్తున్నదని డా. అంబేద్కర్ మాదిరిగానే వారు బుద్ధిజాన్ని స్వీకరించక తప్పనిస్థితి తల ఎత్తుతున్నదని కూడా అభిప్రాయపడ్డారు. జార్ఖండ్ అసెంబ్లీకి ఎన్నికలు ఈ సంవత్సరాంతంలోగా జరగవలసి ఉంది. ఈ కొద్ది కాలానికే ముఖ్యమంత్రిని బలవంతంగా దింపి అరెస్టు ద్వారా అప్రతిష్ఠపాలు చేయడంలో కేంద్ర పాలకుల కుట్రే కనిపిస్తున్నదన్న విమర్శ తోసిపుచ్చదగినదిగా కనిపించడం లేదు. ఢిల్లీ నుంచి రాంచీ వరకు హేమంత్ సోరెన్‌ను ఇడి వేటాడి, వెంటాడిన తీరు సమంజసం అనిపించడం లేదు. ఘోరమైన ఆర్థిక నేరాలకు పాల్పడిన వారు బిజెపిలో చేరి సురక్షితంగా ఉండగలుగుతున్న ఉదంతాలున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇడి అడుగుపెట్టలేకపోడంలోనే కేంద్ర పాలకులు ప్రతిపక్ష నేతలను పనికట్టుకొని రాచి రంపాన పెడుతున్నారని రుజువు అవుతున్నది.

### లైంగిక దాడులకు గురైన బాధితులకు

## బాసటగా నిలుస్తుంది భరోసా కేంద్రం

**పెద్దపల్లి డీసీపీ చేతన - మహిళా భద్రతే లక్ష్యం...పెద్దపల్లిలో జిల్లా భరోసా కేంద్రం**

**భరోసా కేంద్రాన్ని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర డిజిపి రవి గుప్తా**




పెద్దపల్లి,ఫిబ్రవరి 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) లైంగిక దాడులకు గురైన మహిళలు,బాలబాలికలకు భరోసాకేంద్రం ఆసరాగా నిలుస్తుందని పెద్దపల్లి డీసీపీ చేతన తెలిపారు.లైంగిక దాడులకు గురైన మహిళలు,బాలబాలికలకు భరోసా,రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి లో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాలని రాష్ట్ర పోలీస్ డిజీపీ రవి గుప్తాతో అడిషనల్ డిజిపీలు షికా గొయల్,మహేష్ భగత్ తో కల్సి వర్చువల్ ద్వారా నూతనంగా నెలకొల్పబడిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ చేతన ఈ భరోసా కేంద్రం పనితీరును తెలియజేస్తూ,లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని,ఇందలో భాగంగానే భాదితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య,ఆర్థిక సహకారాన్ని అందించబడుతుందన్నారు. వీటితో పాటు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని,అవసరానుకుంటే బాధితులకు భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పించబడటంతో పాటు బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బందితో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబందించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారని. ముఖ్యంగా బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్,గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్ రావు,పెద్దపల్లి సీఐ ఆర్.కృష్ణ,ఎస్సై మల్లేష్,మహిళా ఎస్సై,భరోసా కేంద్రం సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

ఫిబ్రవరి 06, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/పర్వతగిరి) తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శివసేన రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ మేకల సాయి కిరణ్ రెడ్డి గారి సూచనలతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ దిష్టి బొమ్మ దగ్నం చేయడం జరిగింది.




ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వరంగల్ సిటీ మాజీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ రావు, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, కోడిపాక గణేష్ కుమార్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాము అని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్షంలో సరిగా పనిచేయాలని లేనిపక్షంలో ఒక్క బి అర్ ఎస్ నాయకున్నీ తెలంగాణలో తిరగనివ్వం అని ప్రజల మన్ననలు పొందిన కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మీరు ఏమి చేయలేరు అని బిఆర్ఎస్ వాళ్ళు ఓటమిని జీర్ణించుకోలేక పోతున్నారు అని పిచ్చిపట్టినట్టుగా వ్యవహరిస్తున్నారు అని, వెంటనే ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో యువజన కాంగ్రెస్ ముందుండి కొట్లాడుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్, కేదారి భారత్వజ్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సింగపురం తరుణ్,5వ డివిజన్ యూత్ అధ్యక్షుడు రెవెల్లి రాకేష్, శక్తి సూపర్ షీ వరంగల్ కోఆర్డినేటర్ గోవిందు శ్వేత, కాంగ్రెస్ నాయకులు కందికొండ రాజు, వై భాస్కర్, పెనాల సదానందం, పుట్ట మహేందర్, సందీప్, యాదగిరి, లల్లు, ఆఫ్రోజ్, సాయి రాజ్, సాయి కుమార్ చరణ్, గోకుల్, యశ్వంత్, సన్నీ, అఖిల్, పుణ్ణం, బబ్బి, కుశల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా వివక్షకు గురవుతున్న మాదిగలు

**పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలి - దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం**



పెద్దపల్లి,ఫిబ్రవరి 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మాదిగలు రాజకీయ వివక్షకు గురవుతున్నారని,పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని దళిత సామాజిక వర్గానికి దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మాదిగ చైతన్య వేదిక ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. పెద్దపల్లిలో జనాభా ప్రాతిపాదికన మాదిగలు అధికంగా ఉన్నా,ఇప్పటివరకు ప్రాతినిత్యం వహించే అవకాశం రాలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా స్థానికంగా ఉన్న వారికే ఎంపీ టికెట్ కేటాయించాలని తెలిపారు. ఈ నెల 14న అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. 1954 నుండి ఇప్పటివరకు మాలలకు,నేత కాని వారికి ఎంపీ టికెట్ కేటాయించడం వల్ల వారే లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మార్చి 5న 10 వేల మందితో పెద్దపల్లిలో మాదిగ డప్పులతో ర్యాలీ నిర్వహించి భారీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సంకనపల్లి లక్ష్మణ్,కోటగిరి పాపయ్య,మాటూరి దుర్గయ్య అరికీల లక్ష్మణ్,కల్వల మల్లేశం,బొంకురి సాగర్,తాండ్ర శ్రీనివాస్,నరుమెట్ల రామస్వామి,తదితులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకాన్ని కొనసాగించాలి

**76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో దళిత కుటుంబాల అభివృద్ధి శూన్యం - దళిత బంధు సాధన కమిటీ డివిజన్ అధ్యక్షులు ఉట్ల శ్రీనివాస్**




మంథని,ఫిబ్రవరి 06:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని కొనసాగించాలనీ, తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ దళిత బంధు సాధన సమితి మంథని నియోజక వర్గం డివిజన్ అధ్యక్షులు ఉట్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పోనగంటి రాజనర్సు లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంథని లోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు స్కీమును తీసుకురావడం జరిగిందనీ,కొంతమందికి ఈ స్కీం ఇచ్చిన తరువాత ఎలక్షన్ కోడ్ రావడం వల్ల దళిత బంధు స్కీమును ప్రభుత్యం నిలిపి వేయడం జరుగగా,ఇప్పుడు నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దళిత బంధు స్కీమును యధావిధిగా కొనసాగించి తమ దళిత కుటుంబాల అభ్యున్నతికి పాటుపడాలని వారు కొరారు. గత ప్రభుత్వం దళితులు సామజికంగా, ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఈ స్కీమును తీసుకురావడం జరిగిందనీ, స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంకా దళితుల కుటుంబాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా తమా కుటుంబాలు చిన్నభిన్నమవుతున్నఈ అని,తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచన విధానంతో గత ప్రభుత్వం ఈ స్కీమును తీసుకురావడం జరిగిందనీ, దానిలో భాగంగానే ప్రతి నియోజకవర్గాని కి 1100,చొప్పున లబ్ధిదారులను కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శులు,గ్రామాల్లో లబ్ధిదారుల సెలెక్ట్ అయిన వారిని ఇంటింటికి తిరిగి ఎంక్వయిరీ చేయడం జరిగిందనీ,దానిలో భాగంగా తాము అంత కూడా తమ యొక్క కుల నివాస ధ్రువపత్రాలు,బ్యాంకు జీరో అకౌంట్ తీసి,వారికి ఇవ్వడం జరిగిందనీ,దాని ద్వారా వారు తమను ఎంపిక చేసినటువంటి యూనిట్కు అర్హులుగా గుర్తించి తమా పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి కలెక్టర్ కి పంపించడం జరిగిందనీ,కలెక్టర్ నుండి సంబంధిత మంత్రికి పంపించడం జరిగిందనీ,మరల ఎస్సీ కార్పొరేషన్ ఈడి. తమ యొక్క జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందనీ,దానిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 437 కోట్ల బడ్జెట్ను 33 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందనీ,ఎలక్షన్ కోడ్ కారణంగా ఆగిపోయిన ఈ పథకం ఇప్పుడు ఏర్పడినటువంటి నూతన ప్రభుత్వం రాజకీయాల దురుద్దేశంతో చూడకుండా దళితులు ఆర్థికంగా ఎదగాలని,ఈ స్కీమును లబ్ధిదారులకు వర్తించే విధంగా యావత్ తెలంగాణ దళిత కుటుంబాలకు ఈ స్కీము ఎంతో ఉపయోగపడుతుందని ఆలోచన విధానంతో ఈ స్కీమును నిరంతరం కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మంథని నియోజక వర్గం దళిత బంద్ సాధన కమిటీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ మంథని నియోజక వర్గం డివిజన్ అధ్యక్షులు ఉట్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పోనగంటి రాజనర్సు,డివిజన్ కోశాధికారి గద్దల శంకర్,డివిజన్ కార్యదర్శి కాదశి తిరుపతి,ప్రచార కార్యదర్శి పుల్లూరు తిరుపతి,మంతిని మండల ప్రధాన కార్యదర్శి రాజబాబు,గడిపల్లి శ్రీనివాస్,కమాన్పూర్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి రామస్వామి,ఎరుకల శేఖర్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

### లాభదాయక పంటల సాగు వివరాల సేకరణకు

# క్షేత్రస్థాయి పర్యటన వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - ఆయిల్ పామ్ సాగుపై ఉన్న ప్రతి సందేహాలను నివృత్తి చేసుకోవాలి**

- ప్రత్యామ్నాయ పంటల సాగుఆవశ్యకతను గుర్తించి ఇతర రైతులకు అవగాహన కల్పించాలి
- రైతులు ముందుగా తమ పొలంలో కొంత విస్తీర్ణం మీద ప్రత్యామ్నాయ పంట సాగు ప్రారంభించాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆయిల్ పామ్ సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించేందు కు వెళ్తున్న రైతుల బృందంతో సమావేశమైన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి,ఫిబ్రవరి 06:(ప్రజా కలం ప్రతినిధి)లాభదాయక పంటల సాగు వివరాలకు సంబంధించి అన్ని అంశాలను క్షేత్రస్థాయి పర్యటనలో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆయిల్ పామ్ సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెళ్తున్న 25 మంది రైతుల బృందం వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో తన ఛాంబర్ లో సమావేశమై వారితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,కేరళ,తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలలో సైతం వరి ధాన్యం సాగు పెరుగుతుందని,దీనివల్ల మార్కెట్లో వరి డిమాండ్ రోజురోజుకు తగ్గుతుందని, ఇప్పటికే గోడౌన్లలో ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయని, రైతులు ప్రత్యామ్నాయ పంటల దిశగా తప్పనిసరిగా ఆలోచించాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును వరికి ప్రత్యామ్నాయంగా ప్రోత్సహిస్తున్నామని,ఆయిల్ పామ్ సాగు లాభాలపై వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని,అదే సమయం లో రైతులకు నమ్మకం కలిగించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులతో నేరుగా మాట్లాడేందు కు కొంతమంది రైతులను ఎంపిక చేసి క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళుతున్నామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావు పేట మండలం అప్పారావుపేట,దమ్మపేట గ్రామాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగు, ప్రాసెసింగ్ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు పెద్దపల్లి మండలం నుండి ఎంపిక చేసి తిరుమల ఆయిల్ కెం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో విజ్ఞానిక పర్యటనకు పంపుతున్నామని అన్నారు. రైతులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లిన సమయంలో ఆయిల్ పామ్ సాగుపై ఉన్న ప్రతి చిన్న సందేహాన్ని నివృత్తి చేసుకోవాలని, ఆయిల్ పామ్ సాగు పంట వేసే సమయంలో అంతర్ పంటల ద్వారా వచ్చే ఆదాయం,ప్రభుత్వం అందించే సబ్సిడీ,4 సంవత్సరాల కాలం తర్వాత వచ్చే ఆదాయ వివరాలు,మార్కెట్ డిమాండ్,ఇతర అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ముందుగా తమకు నమ్మకం కలిగేందుకు తమ వద్ద ఉన్న భూ విస్తీర్ణంలో కొంతమేర భూమిలో ప్రత్యామ్నాయ పంట సాగు చేయాలని,దాని నుంచి వచ్చే ఆదాయం పరిశీలించిన తర్వాత మిగిలిన భూమిలో విస్తరించవచ్చని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తున్న రైతులు అన్ని అంశాలను పరిశీలించాలని,పర్యటన ముగిసిన తరువాత మన పెద్దపల్లి జిల్లాలో సైతం ఆయిల్ పామ్ సాగు పెరిగే విధంగా మిగిలిన రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూ సమస్యలు ఉన్న రైతులకు వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని,దీని ద్వారా మన దరఖాస్తు స్థితిగతులు తెలుసుకోవచ్చని,ఈ అంశాన్ని గ్రామాలలో రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మ్యూజియంను,భూ సమస్యల సహాయ కేంద్రాన్ని కలెక్టర్ రైతులతో కలిసి సందర్శించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి,నాబార్డ్ ఏ.జి.ఎం.జయప్రకాశ్, సంబంధిత అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మళ్లీ మోడీ ప్రధానిగా గెలుస్తాడు...



ఫిబ్రవరి 06, నర్సంపేట ప్రజాకలం ప్రతినిధి : ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత ఒక కొత్త చరిత్రను సృష్టించి సంకీర్ణ రాజకీయాలకు తావు లేకుండా బలమైన ప్రతిష్టమైన ప్రభుత్వాన్ని ఢిల్లీలో ఉండాలని చెప్పినా నాయకుడు నరేంద్ర మోడీ. ఐదు సంవత్సరాల పరిపాలన తర్వాత నరేంద్ర మోడీ ఏ ప్రలోభాలకు తావు లేకుండా ఏ చిన్నచిన్న హామీలను వెనక అడుగు వేయకుండా మీ బిడ్డగా ఐదు సంవత్సరాల తర్వాత మీ ముందుకు వస్తూ నా పరిపాలన నచ్చి మీరు ఓటు వేయవలసిందిగా కోరగా తన కోరికను నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదించి 2014లో భారతీయ జనతా పార్టీకి 303 సీట్లు ఇచ్చి గెలిపించడం జరిగింది అన్నారు ఇవాళ భారత ప్రధాని గొప్ప విశ్వాసం తెలిపిన వ్యక్తిగా నరేంద్ర మోడీ అనేక సంక్షేమ ఫలాలు బడుగు బలహీన వర్గాలకు చేరే విధంగా ఒక సుస్థిరమైన పాలన ను కొనసాగించారు. పార్టీలకు అతీతంగా పార్టీ జెండాలకతీతంగా అందరూ ఏకమై మరోసారి నరేంద్ర మోడీని ప్రధానిగా ఎన్నుకొని కంకణం కట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు అని అన్నారు.రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉ న్న 17 పార్లమెంటు స్థానాలకు ఐదు క్లస్టర్లు గా ఏర్పాటు చేసుకొని ఒక్కో క్లస్టర్ కు అనుభవం కలిగిన నాయకులను ఇన్చార్జులుగా నియమించడం జరిగింది అన్నారు వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం లను ఒక క్లస్టర్ గా ఏర్పరచడం దానికి ఇన్చార్జిగా ధర్మారావు ని రాష్ట్ర పార్టీ నియమించడం జరిగింది చివరి కి పార్టీలతో సంబంధం లేకుండా మోడీ ని గెలిపించాలని కోరడమైనది తెలంగాణ లో ప్రతి మహిళ ఈసారి పార్లమెంట్ ఓటు మా మోడీకి అని నినాదం ప్రజల్లో వస్తుంది అని అన్నారు. అమెరికా వంటి దేశాలే నరేంద్ర మోడీ కోసం రెడ్ కార్పెట్ వేసి ఘన స్వాగతం పలుకుతుంది. ప్రపంచ దేశాలు భారత వైపు చూస్తున్నాయి అని అన్నారు ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా భారతదేశం అవతరించబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్తినేని ధర్మారావు మానుకోట పార్లమెంట్ క్లస్టర్ ఇంచార్జ్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ , గరికపాటి మోహన్ రావు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కొండేటి శ్రీధర్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ,ముస్కు శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ కన్వీనర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, చందుపట్ల కీర్తి రెడ్డి, ములుగు మానుకోట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నర్సంపేట అసెంబ్లీ ప్రభారి చందుపట్ల సత్యపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డపల్లి నరసింహారాములు , కంభంపాటి ప్రతాప్ బిజెపి నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , మహబూబాబాద్ పార్లమెంటు కో కన్వీనర్ రామచంద్ర రెడ్డి ,నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్,నర్సంపేట కౌన్సిలర్స్ శీలం రాంబాబు, వీరన్న, జుర్రు రాజు, మల్యాల వినయ్ కుమార్ మాజీ స్టేట్ కౌన్సిల్ నెంబర్ తదితరులు పాల్గొన్నారు

## బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల పట్టణంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు చేసిన టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మిగులు బడ్జెట్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని, రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, టిఆర్ఎస్ నాయకులకు లేదని వారు ఆరోపించారు. రాజకీయాలను భ్రష్టు పట్టించి ఈ తిట్ల పురాణాన్ని ఒక డిక్షనరీ లాగా తయారుచేసి ప్రతి ఒక్క రాజకీయ నాయకునికి నేర్పింది కెసిఆర్ అని,రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యలపై టిఆర్ఎస్ నాయకులు వచ్చి వారి సమస్యలను కూడా విన్నవించుకునే పరిస్థితి నెలకొన్నదని , కేటీఆర్ సిరిసిల్ల పర్యటన సందర్భంగా జిల్లెల్ల నుండి సిరిసిల్ల వరకు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన దుస్థితికి కాంగ్రెస్ పార్టీ చరమగీతం పాడిందని అన్నారు.

## బాల్కసుమన్‌పై పోలీసులకు పిర్యాదు

కుత్బుల్లాపూర్ : మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మిజీడిమెట్ల పి.యస్ లో బాల్క సుమన్ పై ఫిర్యాదు చేసారు. తెలంగాణ సి.ఎం. రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సుమన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొవాలని పిర్యాదు లో పేర్కొన్నారు. సి.యమ్ రేవంత్ రెడ్డి పై సుమన్ దిగజారి మాట్లాడారని,,బాల్కా సుమన్ తన స్థాయిని మరచి ఆరోపణలు చేస్తున్నారని ఇక నైనా నోరు అదుపులోకి పెట్టుకోవాలని హితవు పలుకుతూ లేని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కాంగ్రెస్ మహిళా నాయకురాళ్ళు హెచ్చరంచారు.

## గృహ జ్యోతి అర్హులైన వినియోగదారులకు అవగాహన సదస్స

పాల్వంచ : ఉచిత విద్యుత్ పథకం పై అవగాహన సదస్సు వినియోగదారులకు అవగాహన లో భాగంగా పాల్వంచ పట్టణ గొల్లగూడెం ఏరియాలో వినియోగదారుల కు అవగాహన కల్పిస్తూ వినియోగదారులు తమ యొక్క తెల్ల రేషన్ కార్డ్ ఆధార్ నెంబర్ను మరియు తమ యొక్క మొబైల్ నెంబర్ మీటర్ రీడర్ బిల్లు నమోదు సమయంలో పై వివరాలను సాఫ్ట్వేర్ లో నిక్షిప్తం చేయవలసి ఉంటుంది కావున వినియోగదారులు తమ యొక్క తెల్ల రేషన్ కార్డు నెంబర్ను మీటర్ రీడర్ వచ్చే సమయంలో ఉంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారఒకవేళ వినియోగదా రులు వారి యొక్క గృహమునందు అందుబాటులో లేనియెడల వారి యొక్క రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు నెంబర్లను వారి సమీపంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ నందు లేదా విద్యుత్ కార్యాలయాలలో సమర్పించవలసిందిగా కోరినారుఈ కార్యక్రమంలో కొత్తగూడెం సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీ రమేష్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ నందయ్య అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ లక్ష్మణ్ ఎకౌంట్స్ ఆఫీసర్ మరియు ఇతర విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి ఆస్తులపై విచారణ జరిపాలి

హైదరాబాద్ : మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి ఐపీఎస్ అధికారిగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన సమయంలో తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్ష కోట్ల రూపాయల ఆస్తులను అక్రమంగా కూడపెట్టుకున్నారని ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరం, నగర శివార్లు, శివారు జిల్లాల్లోని అత్యంత ఖరీదైన భూములను తన పేరు మీద, కుటుంబ సభ్యులు, బినామీల పేర్ల మీద అక్రమంగా సంపాదించాడని ఆయన వివరించారు. ఇవి కేవలం ఆరోపణలు కాదని, ఆర్టీఐ ద్వారా వివరాలు సేకరించి సాక్షాలతో సహా వెల్లడిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మాజీ డిజిపి మహేందర్ రెడ్డి పై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఏసీబీ డిజిపి లకు ఫిర్యాదు చేసామని తెలిపారు. మంగళవారం సైదాబాద్ డివిజన్ కళ్యాణ్ నగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సినీ నటి దివంగత సౌ0దర్యకు చెందిన వట్టి నాగులపల్లి లోని స్థలాన్ని ఆమె సోదరుడిని బెదిరించి తన పేరు పైకి బదలాయించు కున్నాడని తెలిపారు. గ్యాంగ్ స్టర్ నయిమ్, మరి కొంత మంది రౌడిసీటర్లను ముందుంచి భూములు కాజేసాదన్నారు. ఇదంతా క్విడ్ ప్రో కో విధాన0లో సాగిందన్నారు. మరికొన్ని సందర్భాల్లో తన కిందిస్థాయి అధికారులను ఉపయోగించుకొని భూములు ఆర్జించాడని వివరించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి కూడా ఆయన పలు భూ వ్యవహారాలు చేశారన్నారు. ఆయన శైలి నచ్చక అప్పటి సీఎం రోశయ్య దూరం పెట్టారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహేందర్ రెడ్డి భూముల వ్యవహారంలో సమగ్ర విచారణ చేయించాలని ఆయన కోరారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహమత్ నగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బాల్కసుమన్ దిష్టిబొమ్మ, శవయాత్ర కార్యక్రమం రహమత్ నగర్ లోని దళిత నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రహ్మత్ నగర్ డివిజన్లో పెద్ద ఎత్తున శవయాత్ర మరియు దిష్టిబొమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు మీడియాతో మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమాన్ని తీవ్రంగా ఖండించారు..ఏ రోజు దళిత గురించి మాట్లాడని వాడు సిఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే హక్కు నీకు లేదనిఇంకోసారిఏ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మాట్లాడితే ఇంటిని ముట్టడిస్తామని .. హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రేమనగర్ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ సిఎన్క రెడ్డి. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లో మహా ధర్నా

### ధర్నాలో పాల్గొన్న ఖమ్మం బీసి యువజన సంగం నాయకులు

**బి.సి. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి - బీ.సీ.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలి**

**జనగణనలో కులగణన చేయాలి అని డిమాండ్ - పార్లమెంట్ వద్ద భారీ ధర్నా - దద్దరిల్లిన జంతర్ మంతర్**

ఖమ్మం : కేంద్రం ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉ న్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు.ముఖ్య అతిదిగా పాల్గొన్న ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీల ఉద్యమానికి బీసీ ఉద్యోగులు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ఉ ద్యోగులు ఐకమత్యంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. దేశ జనాభాలో 56 శాతం జనాభా గల బీసీలు కులాల పేరు మీద విడిపోవడం వలన న్యాయమైన డిమాండ్లు సాధించలేకపోతున్నారు. బీసీలలో భావధ్యనం భానిస ఆలోచన విధానం పోవాలన్నారు. బీసీలు తెగించిన పోరాడకపోతే భానిస బ్రతుకులు, బిక్షపు బ్రతుకులు బ్రతక వలసి వస్తుందాని హెచ్చరించారు. 75 సంవత్సరాల తరువాత రాజ్యాంగ బద్దమైన హక్కులు కల్పించకపోతే ఇదేమి ప్రజా స్వామ్యమని ప్రశ్నించారు. బీసీ కోటా క్రింద ఉద్యోగాలు వచ్చాయి. ఈ కులాల నుంచి వచ్చినందున ఈ కులాల అభివృద్ధి కోసం పోరాడే సాంఘిక బాధ్యత భుజాన వేసుకోవాలని పిలుపు నిచ్చారు.బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమిషన్ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం బిసి ఉద్యోగుల సంఖ్య లేకపోతే బీ సి లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. ప్రమోషన్లలలో రిజర్వేషన్లు పెట్టడానికి ఎలాంటి అవరోధాలు లేవన్నారు..కేంద్రస్థాయి ఉద్యోగాలలో 54 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే బి సి ఉద్యోగులు కేవలం 7 లక్షల 50 వేల మంది మాత్రమే ఉన్నారు. దేశ జనాభా లో 56 శాతం ఉన్న బి.సిలకు 14 శాతం ప్రాతినిధ్యం మాత్రమే ఉంది. 74 సం.!! రాల తర్వాత కూడా బి.సిలకు న్యాయం జరగడం లేదు. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వరంగ సంస్థలు, కార్పోరేషన్లు, బ్యాంకింగ్, రక్షణ రంగం నుండి మొదలుకొని రాష్ట్రపతి, ప్రధానమంత్రి కార్యాలయాల వరకు బి సీ లకు ప్రాతినిథ్యం లేదు. బి సి ఉద్యోగులు అటెండర్లు, వాచ్ మెన్లు గానే మిగిలిపోతూ, గెజిటెడ్ అధికారి కాకుండానే పదవి విరమణ చేస్తున్నారు. మండల్ కమిషన్ సిఫార్సు ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలలో 27% బి సి రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన 28 సంవత్సరాల తరువాత కూడా బి.సి ఉ ద్యోగుల శాతం పెరుగక పోవడం శోచనీయం. ఉద్యోగుల సంఖ్య 14 శాతం దాటకపోవడం బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్లనే ఇంత అన్యాయం జరుగుతుందన్నారు.విద్యా, ఉద్యోగ నియామకాలలో బి.సి రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ నిబంధన విధించిన తీరు బి.సి ల పై వివక్ష, చిన్న చూపు చూస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తుంది. ఆరు రిజర్వేషన్ల వర్గాలు ఎస్సి/ ఎస్టీ/ వికలాంగులు మహిళ రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ బి.సి.ల కే ఎందుకు విధించారు? రిజర్వేషన్ల లక్ష్యం ఆర్థికాభివృద్ధి కాదు. పాలన లో బి.సి. లకు భాగస్వామ్యం కల్పించడం ఒకటైతే: రిజర్వేషన్ల ద్వారా చదువు, ఉద్యోగం తద్వార అధికారం లో ఈ వర్గాల సామజిక హోదా పెంచడం ఇంకొక భాగం. కాని అర్థం పర్థం లేని క్రిమిలేయర్ బి.సి. లకే ఎందుకు కల్పించడం లేదు. ఇది బి.సి ల పట్ల వివక్షత కాదా? ప్రభుత్వాలు ఇంత చిన్న విషయం లో కూడా బి.సి లకు అన్యాయం చేశారని విమర్శించారు.స్వాతంత్ర వచ్చి 76 సంవత్సరాలు గడిచిన 56% జనాభా గల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఈకులాల అభివృద్ధి జరగడం లేదు అని సామాజిక వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లు యున్నవి. కానీ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖఏర్పాటు చేయకపోవడం వలన అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు 2 వేల కోట్లు కేటాయించి 56 శాతం జనాభా ను అవమానించారని అన్నారు. కేంద్ర బడ్జెట్ 45 లక్షల 50 వేల కోట్లు ఉంటే 56 శాతం జనాభా గల బీసీలకు కేవలం 2 వేల కోట్లు కేటాయించారు. ఇది ఏ మూలకు సరిపోతుంది ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ బిసి అభివృద్ధికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16 సిఫార్సులు చేశారు. కానీ ఇంతవరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు పెట్టారు వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదు.

# అందెశ్రీ పాటకు అందలం



హైదరాబాద్ : జయ జయహే తెలంగాణ.. జనని జయకేతనం.. ముక్కోటి గొంతుకలు ఒక్కటైన జనచేతనం.. తెలంగాణ ఉద్యమ సమయంలో అందరిని ఏకం చేసిన పాట ఇది. జనాలలో తెలంగాణ ఉద్యమకాంక్షను జ్వలింప చేసిన పాట ఇది. అంతటి ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ పాటను వినిపించేవారు. ఉద్యమం జరుగుతున్నప్పుడు పలు వేదికలలో కేసీఆర్ ఈ పాటను ఆలపించేవారు. కానీ తర్వాత ఏం జరిగిందో తెలియదు.. తెలంగాణ ఏర్పాటైన తర్వాత ఈ గేయం రాష్ట్ర గేయం అవుతుందని అందరూ అనుకున్నారు. కానీ అలాంటిది జరగలేదు. పైగా రాష్ట్రానికి ఒక గేయం అంటూ ఏదీ లేదని 2021 సంవత్సరం నిండు అసెంబ్లీలో అప్పటి మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అడిగిన ప్రశ్నకు కేసిఆర్ ఒక సమాధానంగా చెప్పారు.ఎప్పుడైతే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ఒక గేయం అంటూ లేదని చెప్పారో.. అప్పుడే రేవంత్ రెడ్డి స్పందించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి గేయం అంటూ లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ అమరవీరులకు పూర్తిగా న్యాయం చేయలేదని, తెలంగాణ అమరవీరుల లెక్క ప్రభుత్వం వద్ద లేదని, కనీసం తెలంగాణ రాష్ట్రానికి ఒక అధికారిక గేయమంటూ కూడా లేదని ఆయన అప్పట్లో ప్రశ్నించారు. ఇదే విషయాలను ప్రస్తావిస్తూ పలు సందర్భాలలో వివిధ వేదికల వద్ద ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి నిలదీశారు.. అయితే దీనిపై ప్రభుత్వం నుంచి ఒక స్పష్టమైన సమాధానం రాలేదు. దీంతో అప్పటి అధికార భారత రాష్ట్ర సమితి డిఫెన్స్ లో పడిపోయింది. ఇదే కాకుండా తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీని పలు సందర్భాల్లో పొగిడిన కేసీఆర్.. ముఖ్యమంత్రి అయిన తర్వాత అసలు పట్టించుకోలేదు. ఒకానొక దశలో తెలంగాణ సాహిత్య అకాడమీకి అందెశ్రీని అధ్యక్షుడిని చేస్తారని వ్యాఖ్యలు వినిపించాయి. కానీ అలాంటివి జరగకపోగా.. 10 సంవత్సరాలుగా కెసిఆర్ ఆయనను పట్టించుకోలేదు. పైగా తనకు భజన చేసే వారికి మాత్రమే పదవులు ఇచ్చారనే అపవాదు కూడా కెసిఆర్ మూట కట్టుకున్నారు. ఇలా 10 సంవత్సరాలు గడిచిన తర్వాత ఎన్నికలు రానే వచ్చాయి. ఎన్నికల సమయంలో తెలంగాణకు రాష్ట్ర గేయాన్ని ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి అందెశ్రీతో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం ఉద్దేశాన్ని రేవంత్ ముందు ఉంచారు. అంతేకాదు పాలకుడికి ఎటువంటి సోయి ఉండాలి? కళాకారు లపై ఎలాంటి గౌరవం ఉండాలి? కళాకారులను గుర్తించకపోతే వచ్చే నష్టమేంటి? వ్యక్తిగత ప్రతిష్టకు పోతే జరిగే పరిణామాలు ఏంటి? ఇలా అన్ని విషయాలపై రేవంత్ రెడ్డితో అందెశ్రీ మాట్లాడారు. అందె శ్రీ మాటలు రేవంత్ రెడ్డిని కదిలించినట్లు ఉన్నాయి. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం విజయం సాధించింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన నిర్ణయాన్ని ఆదివారం రాష్ట్ర క్యాబినెట్లో చర్చించి అమల్లో పెట్టారు. మొత్తానికి తెలంగాణ రాష్ట్రానికి అధికారిక గేయాన్ని అమల్లోకి తెచ్చారు. అందెశ్రీకి ఇచ్చిన మాట నిలుపుకున్నారు. కెసిఆర్ చేసిన తప్పును రేవంత్ గుర్తుచేసి మరీ సరిదిద్దారు.. ఒక రకంగా కేసీఆర్ ను రేవంత్ తెలంగాణ సెంటిమెంటుతో కొట్టారు. సెంటిమెంట్ కాపీరైట్ భారత రాష్ట్ర సమితికి మాత్రమే సొంతం కాదని నిరూపించారు. మరి ఈ పరిణామాలతో భారత రాష్ట్ర సమితి ఎలాంటి కౌంటర్ ఇస్తుందో వేచి చూడాలి.

## ఆల్ ఇండియా నేషనల్ మైనారిటీ ఉపాధ్యక్షులుగా మురళీ మోజేష్ ఎన్నిక

కల్లూరు, ఫిబ్రవరి 6 (ప్రజా కలం న్యూస్): ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ నేషనల్ మైనారిటీ ఉపాధ్యక్షులుగా ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తాటి మురళీ మోజేష్ ఎన్నికయ్యారు.



ప్రకాశంజిల్లా పుల్లలచెరువు మండలం మర్రివేముల గ్రామంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు, ఆల్ ఇండియా కౌన్సిల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ పిడుగు విజయకుమార్, జాతీయ చైర్మన్ డాక్టర్ పి. సురేష్, ఉమెన్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ పి లోమినా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని హక్కుల గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని, వాటి గురించి క్షుణ్ణంగా వివరించారు. నూతన ఉ పాధ్యక్షులు మురళి మోజేష్ మాట్లాడుతూ పెద్దలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ విజయ్ కుమార్, కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మోజేషును శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు

## ఓఆర్ఆర్ లో రోడ్డు ప్రమాదం..ఇద్దరు మృతి

మేడ్చల్ : మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 6 దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో రెండు కార్లు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. సోమవారం అర్ధరాత్రి మేడ్చల్ ఓఆర్ఆర్ లో ఇన్నోవా కార్ వస్తుండగా ఎదురుగా వస్తున్న ఎస్యూవి కార్ ఢీ కొంది. ఒక వ్యక్తి అక్కడి అక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. ప్రాధమిక దర్యాప్తులో సంఘటన స్థలం మృతి చెందిన మృతుడు వనస్థలిపురం కి చెందిన రెడ్డప్ప రెడ్డి గా గుర్తించారు. ఘటనలో ఇన్నోవా కారు పల్టీలు కొట్టింది. కారు నుజ్జు నుజ్జై అందులోని రెడ్డప్ప రెడ్డి అక్కడి అక్కడే మృతి చెందాడు.

## ఇద్దరూ ఆకతాయిలను అరెస్టు చేసిన పోలీసులు

నంద్యాల : జిల్లా కేంద్రం పరిధిలోని సాదిక్ నగర్ కు చెందిన యస్.సాదిక్ హుస్సేన్, ఎస్.సాజిద్ ఇద్దరు ఫిబ్రవరి 2వ తేదీ శుక్రవారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో గాంధీ చౌక్ సెంటర్ లో బర్త్ డే పార్టీ పేరున కేక్ కట్ చేస్తూ, గట్టిగా కేకలు వేస్తూ, అల్లరి చేస్తూ, వచ్చిపోయే వాహనాలకు, ప్రజల శాంతికి భంగం కలిగిస్తూ, ఆడవారితో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉన్నందున వారిని నంద్యాల వన్ టౌన్ పోలీస్ అదుపులోకి తీసుకొని నంద్యాల రెండవ తరగతి మేజిస్ట్రేట్ రాంభూపాల్ రెడ్డి ముందు హాజరపరచగా రెండు రోజుల కారాగార శిక్ష విధించడం కూడా జరిగినది.కావున నంద్యాల టౌన్ లోని గాంధీ చౌక్, శ్రీనివాస్ సెంటర్, ఆత్మకూరు బస్టాండ్, ఆర్టిసి బస్ స్టాండ్ ప్రాంతాల యందు పెర్మిషన్ లేకుండా వ్యక్తిగత కార్యక్రమాల కోసం జంక్షన్ ప్రజలను గాని, వచ్చి పోయే వాహనాలను గాని అడ్డగించి ప్రజాశాంతికి భంగం కలగజేసినట్లయితే పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ బి.వెంకట చలపతి తెలియజేసారు.

## కలెక్టర్ ను కలిసిన జిల్లా వీఆర్వోల సంఘం నేతలు..!

తిరుపతి : వీఆర్వోల సంఘం కలెక్టర్ ఘన సన్మానం తిరుపతి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీశాను తిరుపతి జిల్లా వీఆర్వోల సంఘంనేతలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ లక్ష్మీ శను జాయింట్ కలెక్టర్ శుభం బస్వల్ ను కలిసిన వీఆర్వోల సంఘం నేతలతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నిష్పక్షపాతంగా పనిచేసి ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా బాధ్యతగా పనిచేయాలన్నారు. అంతకు ముందు తిరుపతి జిల్లా వీఆర్వో సంఘం అధ్యక్షుడు ఆర్. నాగరాజ, డివిజన్ అధ్యక్షులు చంగల రాయులు, జీ .భాస్కర్ ,హరికృష్ణ, ప్రసాద్ లు వారిని సన్మానించారు.

## పాతూరు రైల్వే ట్రాక్ డ్రైనేజీ పనులు పరిశీలించిన కమిషనర్ శామ్యూల్

తాడేపల్లిగూడెం :స్థానిక పాతూరులో జరుగుతున్న డ్రైనేజీ పనులను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ పరిశీలించారు. ఉదయాన్నే వార్డులు పర్యటనలో భాగంగా ఆయన పాతూరులో రైల్వే ట్రాక్ ను ఆనుకుని జరుగుతు న్న డ్రైనేజీ పనులను చూడడానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన జరుగుతు న్న పనులను పరిశీలించారు. ఎగువ నుంచి వచ్చే మురుగునీరు మొత్తం ఎలాంటి అంతరాయం లేకుండా దిగువకు ప్రవహించేలా డ్రైనేజీలో పూడికను తీయడంతో పాటు వెడల్పు చేయాలని కమిషనర్ శామ్యూల్ సూచించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ గోపాల్ రావు, మున్సిపల్ ఇంజనీర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతుల ఆగ్రహం

బుర్గంపహాడ్ : క్వింటాలుకు పది కిలోలు తారం తీస్తున్నారంటూ పత్తి రైతులు ఆందోళనకు దిగిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక జిన్నింగ్ మిల్లులో దిగుమతికి వచ్చిన ట్రాక్టర్లు, లారీలను సమయానికి సరకు దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారని.. క్వింటాలుకు పది కిలోలు తారం తీస్తున్నారని ఆరోపిస్తు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్లు పెట్టి బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. రైతుల ధర్నాతో రహదారికి ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. అధికారులు సైతం మిల్లు యాజమాన్యానికే వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న బూర్గంపాడు పోలీసులు రైతులతో మాట్లాడుతున్నారు. తమకు న్యాయం జరిగేవరకు ఆందోళన విరమించేది లేదని రైతులు భీష్మించడంతో ఆందోళన కొనసాగుతోంది.

## కెసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న లేకున్నా కెసీఆర్ పేదింటి ఆడపడుచులకు మేనామామ..!!

బోథ్ : తలమడుగు మండల కేంద్రం లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నేటి నుండి నేటి వరకు సుమారు 50 ఏండ్లు పరిపాలించిన కూడా పేద ప్రజలకు చేసింది ఏమి లేదు కానీ గత 10 సంవత్సర కాలంలోనే 50 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనకు తలదన్నే విధంగా యావత్ భారత దేశనికే తలమానికం అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసీఆర్ అని అన్నారు, నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకలే నేడు ఈ ప్రభుత్వం ఇస్తున్నది కానీ గెలిచిన 6 రోజులకే (సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా) అమలు చేస్తా అన్న హామీలు ఏమైంది అని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 6 రోజులకే తులం బంగారం ఇస్తన్న హామీ ఏమైంది అని అన్నారు.

# గ్రూప్-1 లో కొత్త వారికి అవకాశం

హైదరాబాద్ : తెలంగాణలో గ్రూప్-1 పోస్టుల భర్తీపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. రాష్ట్రంలో గ్రూప్-1 కేటగిరీ ఖాళీల భర్తీకి సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ చర్యలు మొదలుపెట్టింది. సాధ్యమైనంత త్వరగా నోటిఫికేషన్ ఇచ్చి, వాటి భర్తీకి ఏర్పాట్లు చేయాలని టీఎస్?పీఎస్సీ భావిస్తోంది. ఇప్పటికే గ్రూప్-1 పోస్టుల ఖాళీల వివరాలను ఆర్థికశాఖ కోరగా.. అన్ని డిపార్ట్ మెంట్లలో కేవలం 43 మాత్రమే ఖాళీగా ఉన్నాయని అధికారులు తేల్చారు. మరో 23 పోస్టుల భర్తీపై వివాదాలుండటంతో, ఈ అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని ఆర్థికశాఖ భావిస్తోంది. దీనికితోడు రానున్న ఆరు నెలల్లో ఖాళీ అయ్యే పోస్టుల వివరాలనూ సేకరించాలని యోచిస్తున్నారు. కనీసం వంద పోస్టులనైనా కలపాలనే భావనలో ఉన్నారు. గ్రూవ్-1 ఖాళీలకు ఆర్థికశాఖ నుంచి అనుమతి రాగానే.. సప్లిమెంటరీ నోటిఫికేషన్ విడుదల చేయాలని టీఎస్‌పీఎస్సీ ఆలోచనగా ఉంది. ప్రస్తుతం కొత్త కమిషన్ సమావేశం నిర్వహించి, ఈ నిర్ణయాలు తీసుకోవాలని యోచిస్తున్నారు. అయితే, ప్రభుత్వం చైర్మన్‌తో పాటు ఐదుగురు సభ్యులను నియమించిన సంగతి తెలిసిందే. అయితే వీరిలో ఇద్దరు సభ్యులు ఇంకా విధుల్లో చేరలేదు. మరో సభ్యురాలు సెలవులో ఉన్నారు. ఈ నేపథ్యంలో కమిషన్ సమావేశం ఆలస్యమవుతుందని తెలుస్తోంది. మరో వారంలో సమావేశం నిర్వహించి, దాంట్లో కీలకమైన అంశాలపై నిర్ణయం తీసుకునే అవకాశముంది.గతేడాది 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. అయితే ఈ పోస్టులకు మరిన్ని పోస్టులు కలిపితే మొత్తం ఖాళీల సంఖ్య 600 వరకూ ఉండే అవకాశం ఉంది. అదనపు పోస్టులకు సంబంధించి సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలని టీఎస్?పీఎస్సీ యోచిస్తోంది. ఈ క్రమంలో సప్లిమెంటరీ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసే పోస్టులకు గతంలో దరఖాస్తు చేసిన వారితో పాటు కొత్త వారికి అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. అయితే, కొత్తగా దరఖాస్తు చేసేవారు మాత్రం కొత్త పోస్టులకు మాత్రమే అర్హులుగా ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో గ్రూప్-2కు ఇలాగే చేసినట్లు టీఎస్?పీఎస్సీ వర్గాలు అంటున్నాయి. ఒకవేళ ఈ నిబంధనను మార్చాలనుకుంటే సర్కారు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

**సుప్రీంకోర్టు నుంచి కేసు వెనక్కి!**

తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా గతేడాది అక్టోబరు 16న తొలిసారి ప్రిలిమ్స్ నిర్వహించారు. తరువాత ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగుచూడటంతో కమిషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తరువాత మళ్లీ ఈ ఏడాది జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించింది. టీఎస్‌పీఎస్సీ వీరి నుంచి 1:50 నిష్పత్తిలో 25 వేల మందిని ఈ ఏడాది జనవరిలో మెయిన్స్‌కు ఎంపిక చేసింది. జూన్‌లో ప్రధాన పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూలు వెలువరించింది. అనూహ్యంగా ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగుచూడటంతో కమిషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తిరిగి జూన్ 11న ప్రిలివ్స్ నిర్వహించగా 2,33,506 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షను కూడా కోర్టు రద్దు చేసింది. అయితే ఈ తీర్పుపై టీఎస్‌పీఎస్సీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రస్తుతం దీనిపై కేవియెట్ పిటిషన్ కూడా వేశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో ముందుకు పోతే, తీర్పు రావడం ఆలస్యమైతే ఎలా అనే ఆందోళన కమిషన్‌లో నెలకొన్నది. ఈ నేపథ్యంలో కేసును విత్ డ్రా చేసుకొని, మళ్లీ పరీక్ష పెట్టాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

# సీబీఎస్ఈ హాల్ టిక్కెట్లు విడుదల



న్యూఢిల్లీ : సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచింది. సంబంధిత పాఠశాలల యాజమాన్యాలు వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. యూజర్ ఐడీ, పాస్‌వర్డ్, ఇతర వివరాలను నమోదు చేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. విద్యార్థులు తమ అడ్మిట్ కార్డులను సంబంధిత పాఠశాలల నుంచి పొందవచ్చు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు, ప్రైవేటు విద్యార్థుల అడ్మిట్ కార్డులను కూడా సీబీఎస్ఈ విడుదల చేసింది.

హాల్‌టికెట్లు ఇలా డౌన్‌లోడ్ చేసుకోండి..

హాల్‌టికెట్ల కోసం విద్యార్థులు మొదట అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి.

క్లిక్ చేయగానే వచ్చే పేజీలో సీబీఎస్ఈ క్లాస్-10, 12 పరీక్షల హాల్‌టికెట్లకు సంబంధించినలింక్ మీదక్లిక్ చేయాలి.

విద్యార్థులు తమ వివరాలు నమోదుచేయగానే పరీక్ష హాల్‌టికెట్లు కంప్యూటర్ స్క్రీన్ మీద కనిపిస్తాయి.

హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

ప్రింట్ తీసుకుని పరీక్షల సమయంలో వెంటతీసుకెళ్లాలి.

సీబీఎస్సీ బోర్డ్ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 15 మార్చి 13 వరకు పదోతరగతి పరీక్షలు, ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు 12వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. రెగ్యులర్ విద్యార్థులతో పాటు ప్రైవేటుగా పరీక్ష రాస్తున్న వారి అడ్మిట్ కార్డులను విడుదల చేశారు.కాగా, పరీక్షకు పరీక్షకు మధ్య గ్యాప్ ఇవ్వడంతోపాటు జేఈఈ మెయిన్ వంటి పోటీ పరీక్షల తేదీలను దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్‌ను రూపొందించారు. సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షలకు సంబంధించి, ఫిబ్రవరి 16న జరగాల్సిన రిటైల్ పేపర్‌ను ఫిబ్రవరి 28కి మార్చారు. మార్చి 4, 5 తేదీల్లో జరగాల్సిన టిబెటన్, ఫ్రెంచ్ పరీక్షలను ముందుకు తీసుకొచ్చారు. ఫిబ్రవరి 20న ఫ్రెంచ్, ఫిబ్రవరి 23న టిబెటన్ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షలకు సంబంధించి కేవలం ఫ్యాషన్ స్టడీస్ సబ్జెక్టు పరీక్ష తేదీ మాత్రమే మారింది. మార్చి 11న జరగాల్సిన ఈ పరీక్షను మార్చి 21కి మార్చారు. పదోతరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13 వరకు; 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 10.30గంటలకు మొదలవుతాయని సీబీఎస్ఈ బోర్డు తెలిపింది.జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో, అంతర్జాతీయ ఒలింపియాడ్‌లలో పాల్గొంటూ సీబీఎస్ఈ10, 12 తరగతుల పరీక్షలు రాయలేని విద్యార్థుల కోసం సీబీఎస్ఈ బోర్డు ప్రత్యేక పరీక్షలను నిర్వహించాలని కూడా కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. అయితే ఇది కేవలం రాతపరీక్షలకు మాత్రమే వర్తిస్తుంది. కంపార్ట్‌మెంట్, ప్రాక్టికల్స్‌కు ప్రత్యేకంగా పరీక్షలను మాత్రం అందరితో కలిపే రాయాల్సి ఉంటుంది. క్రీడలు, ఎడ్యుకేషన్ పోటీల్లో పాల్గొనేలా యువతను ప్రోత్సహించేందుకే విద్యాశాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు ఇక ఏడాదికి రెండుసార్లు..

సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్షల విధానంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం (2024-25) నుంచి ఏడాదిలో రెండుసార్లు బోర్డు పరీక్షలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే పరీక్షలను రెండుసార్లు రాయాలా లేదా ఎప్పటిలా ఒకేసారి రాయాలా అనేది విద్యార్థుల ఇష్టమని స్పష్టం చేసింది. ఇది పూర్తిగా ఐచ్ఛికం. విద్యార్థులు రెండు సార్లు తప్పనిసరిగా రాయాలన్న నిర్బంధమేమీ లేదని తెలిపింది. ఒకవేళ రెండు సార్లు పరీక్షలు రాస్తే.. ఎందులో ఎక్కువ మార్కులు వస్తే.. ఆ మార్కులనే పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించింది.

**ఒత్తిడి తగ్గించేందుకే..**

విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర విద్యాశాఖ తెలిపింది. సంవత్సరానికి పరీక్ష రాసే అవకాశం ఒక్కసారే ఉంటుందనే కారణంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, అందుకే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. దాంతో పాటూ రెండు సార్లు పరీక్షలు రాయడం వలన విద్యార్థులు పూర్తిస్థాయిలో ప్రిపేర్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. దానివలన వారికి స్కోర్ కూడా ఎక్కువ వస్తుంది. అదే మొదటిసారిలోనే మంచి మార్కులు వస్తే రెండో సారి రాయక్కర్లేదు కూడా. దీనివలన ఏడాది మొత్తం ఒత్తిడి కూడా ఉండదని చెబుతున్నారు.

# చిన్న పిల్లలను వాడితే వేటే..

న్యూఢిల్లీ : దేశంలో సార్వత్రిక లోక్‌సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రచారానికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. రాజకీయ పార్టీలు.. చిన్న పల్లలను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించరాదని ఆదేశించింది. పార్టీ అభ్యర్థికి సంబంధించిన పోస్టర్లు అంటించటం, కరపత్రాలు పంచటం, ఎన్నికల ర్యాలీల్లో చిన్న పిల్లల చేత నినాదాలు చేయించటం వంటి పనులకు చేయరాదని పేర్కొంది.ఎన్నికలకు సంబంధించి ప్రచారంలో చిన్న పిల్లలను భాగం చేస్తే సహించబోమని ఈసీ వెల్లడించింది. రాజకీయనేతలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ప్రచారంలో చిన్న పిల్లలను ఎత్తుకోవటం, ర్యాలీలో పాల్గొనే ప్రచార వాహనాలపై పిల్లలను ఎక్కించటం, వారికి పార్టీ జెండాలు ఇచ్చి ప్రచారం చేయించటం వంటి చర్యలకు పాల్పడకూడదని ఆదేశించింది. రాజకీయ పార్టీలు పోస్టర్లు, కర పత్రాల పంపిణీ, నినాదాలతో ఎక్కడైనా పిల్లలను ప్రచారంలో వాడుకున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మధ్య రాజకీయ నేతలు పిల్లలను తమ పార్టీల ప్రచారం కోసం వాడుకుంటున్న తీరు కనిపిస్తోందని.. ఈ పరిణామం మంచిది కాదని తెలిపింది. రాబోయే ఎన్నికల్లో ప్రజా స్వామ్య విలువలను కాపాడుకోవడంలో అధికారులు, పార్టీ నేతలు క్రియాశీల భాగస్వాములు కావాలని కోరారు. అయితే పిల్లలు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఏదైనా రాజకీయ నేత, అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే మాత్రం తమ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు కాదని స్పష్టం చేసింది. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు ఈసీ మార్గదర్శకాలను పాట్టించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు.గత ఏడాది కూడా ఈసీ ఇలాంటి ఉత్తర్వులు జారీ చేసంది. అయితే అప్పట్లో ఎన్నికల అధికారులనూ హెచ్చరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు , ఇతర సామాగ్రిని తీసుకెళ్లడానికి కొన్ని చోట్ల పిల్లలను ఉపయోగించుకుటంన్నారని.. ఇలా చేస్తే జిల్లా ఎన్నికల అధికారులు వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని. .. చట్టం యొక్క పరిణామాలను ఎదుర్కోవడమే కాకుండా తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని చోట్ల బాల కార్మికులను వాడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతున్నాయి. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఇటువంటి కార్యకలాపాలపై సీరియస్‌గా ఉంది. అందుకే ఈసీ ఈ సారి పూర్తి స్థాయి ఉత్తర్వులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. దేశంలో సార్వత్రిక

లోక్‌సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రచారానికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. రాజకీయ పార్టీలు.. చిన్న పల్లలను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించరాదని ఆదేశించింది. పార్టీ అభ్యర్థికి సంబంధించిన పోస్టర్లు అంటించటం, కరపత్రాలు పంచటం, ఎన్నికల ర్యాలీల్లో చిన్న పిల్లల చేత నినాదాలు చేయించటం వంటి పనుల కు చేయరాదని పేర్కొంది. ఎన్నికలకు సంబంధించి ప్రచారంలో చిన్న పిల్లలను భాగం చేస్తే సహించబోమని ఈసీ వెల్లడించింది. రాజకీయ నేతలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ప్రచారంలో చిన్న పిల్లలను ఎత్తుకోవటం, ర్యాలీలో పాల్గొనే ప్రచార వాహనాలపై పిల్లలను ఎక్కించటం, వారికి పార్టీ జెండాలు ఇచ్చి ప్రచారం చేయించటం వంటి చర్యలకు పాల్పడకూడదని ఆదేశించింది. రాజకీయ పార్టీలు పోస్టర్లు, కర పత్రాల పంపిణీ, నినాదాలతో ఎక్కడైనా పిల్లలను ప్రచారంలో వాడుకున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మధ్య రాజకీయ నేతలు పిల్లలను తమ పార్టీల ప్రచారం కోసం వాడుకుంటున్న తీరు కనిపి స్తోందని.. ఈ పరిణామం మంచిది కాదని తెలిపింది. రాబోయే ఎన్నికల్లో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడంలో అధికారులు, పార్టీ నేతలు క్రియాశీల భాగస్వాములు కావాలని కోరారు. అయితే పిల్లలు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఏదైనా రాజకీయ నేత, అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే మాత్రం తమ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు కాదని స్పష్టం చేసింది. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు ఈసీ మార్గదర్శకాలను పాట్టించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు.గత ఏడాది కూడా ఈసీ ఇలాంటి ఉత్తర్వులు జారీ చే?సంది. అయితే అప్పట్లో ఎన్నికల అధికారులనూ హెచ్చరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు , ఇతర సామాగ్రిని తీసుకెళ్లడానికి కొన్ని చోట్ల పిల్లలను ఉపయోగించుకుటంన్నారని.. ఇలా చేస్తే జిల్లా ఎన్నికల అధికారులు వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని. .. చట్టం యొక్క పరిణామాలను ఎదుర్కోవడమే కాకుండా తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని చోట్ల బాల కార్మికులను వాడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతున్నాయి. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఇటువంటి కార్యకలాపాలపై సీరియస్‌గా ఉంది. అందుకే ఈసీ ఈ సారి పూర్తి స్థాయి ఉత్తర్వులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది.

### నాటి మంత్రి గంగుల కనుసన్నల్లో భూకబ్జాలకు సహకరించిన

# రెవిన్యూ, పోలీస్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి

**-బిఅర్ఎస్ నేతలు చేసిన భూకబ్జాలకు పాత్రధారి, సూత్రధారి గంగుల కాదా..?**

**-భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొని జైల్లో ఉన్న నిందితులతో గంగుల మూలఖత్ కావడంలో ఆంతర్యమేమిటో..?-బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి**



కరీంనగర్ : నాటి మంత్రి, నేటి ఎమ్మెల్యే గంగుల కనుసన్నల్లో భూకబ్జాలకు సహకరించిన రెవిన్యూ, పోలీస్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.కరీంనగర్ లో భూముల రేట్లు ఆకాశాన్ని అంటడంతో బి.అర్.ఎస్ ప్రభుత్వ అండదండలతో ఆ పార్టీ నాయకులు గత పదేళ్లుగా అధికారం ముసుగులో సామాన్యులకు చెందిన ప్రైవేట్ భూములతో పాటు ప్రభుత్వ భూములను విడిచిపెట్టకుండా విచ్చలవిడిగా కబ్జాలకు పాల్పడ్డారని, ఈ భూ కబ్జాలను కాపాడాల్సిన కొంతమంది రెవిన్యూ అధికారులు, అలాగే పోలీస్ అధికారులు భూకబ్జాదారులకే వంతపాడుతూ కమిషన్లకు కక్కుర్తి పడి, లంచాల మత్తులో మునిగినారని, అలాగే నాటి మంత్రి, నేటి ఎమ్మెల్యేగా భూకబ్జాలను అరికట్టాల్సిన గంగుల కమలాకర్ ఈ భూ మాఫియాకు పాల్పడ్డవారికే వంతపాడుతూ తనే సూత్రదారి, పాత్రదారి పాత్ర పోషించాడని, దీనికి సజీవ సాక్ష్యం భూకబ్జాల ఆరోపణలతో జైల్లో ఉన్న నిందితులతో గంగుల కమలాకర్ మూలఖత్ కావడమే ఇందుకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఆరోపించారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ లో అనేక ఏళ్లుగా చేసిన భూకబ్జాలకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి రూపంలో ఒక మంచి ఆఫీసర్ రావడం, వారు భూఆక్రమణల పై ఎకనామిక్ ఆఫెన్స్ వింగ్ (ఇ.ఓ.డబ్ల్యూ) పేర స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేసి బాధితుల నుండి తనే స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, న్యాయ సలహాలు తీసుకుంటూ, అన్యాయంగా సామాన్యుల నుండి దౌర్జన్యంగా లాక్కున్న భూములను ఇప్పిస్తూ, భూమాఫియాకు పాల్పడ్డ భూకబ్జాదారుల పై కేసులు పెట్టి జైళ్లకు పంపడాన్ని బీజేపీ పార్టీ స్వాగతిస్తూ సి.పి కి కృతజ్ఞతలు తెలియపరుస్తు బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి సి.పి ని ప్రశంశించారు. అలాగే జిల్లా పరిపాలనాధికారైన కలెక్టర్ మౌనం వీడి నిక్కచ్చిగా వ్యవహరించి కరీంనగర్ కార్పొరేషన్ లోని విలీన గ్రామాలైన పద్మనగర్, రేకుర్తి, సీతారాంపూర్, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి, వల్లంపాడ్, సదశివపల్లి, నుస్తులాపూర్ లతో పాటు కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ తో పాటు ఇతర గ్రామాలు, అలాగే కొత్తపల్లి మున్సిపాలిటీ, కొత్తపల్లి మండల పరిధిలోని గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేట్, అసైన్, సిలింగ్ భూములతో పాటు ఎస్.అర్.ఎస్.పి భూములను పరిరక్షించడానికి జిల్లా కలెక్టర్ ముందుకు వచ్చి నీతి, నిజాయితీ గల స్ట్రిక్ట్ ఆఫీసర్లచే సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తున్నదని బేతి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇదే కాకుండా ఇప్పటివరకు ఈ భూకబ్జాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించి కమిషన్ల రూపంలో లంచాలు తీసుకున్న గతంలో పని చేసిన అర్.డి.ఓ, అలాగే కొంతమంది తహసీల్దార్ లతో పాటు క్రింది స్థాయి రెవిన్యూ అధికారుల పై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకొని కబ్జాలకు గురైన భూములను తిరిగి స్వాధినపరుచుకోవాలని బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్లను అడ్డాలుగా చేసుకొని భూకబ్జాలకు సంపూర్ణంగా సహకరించి పెద్ద ఎత్తున కమిషన్లు తీసుకున్న కొంతమంది పోలీస్ అధికారుల పై కేసులు పెట్టి వారిని సస్పెండ్ తో సరిపెట్టకుండా సర్వీస్ నుండి తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కరీంనగర్ సి.పి ని బీజేపీ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తూ ఆ దిశగా అడుగులు వేస్తారని ఆశిస్తూన్నామన్నారు. అలాగే భూకబ్జాల ఆరోపణలు ఎదుర్కొని జైల్లో ఉన్నప్పుడు నిందితులను కోర్టు పర్మిషన్ తో కస్టడీలోకి తీసుకొని విచారించిన వాంగ్మూలాలను మీడియా సమావేశం పెట్టి కరీంనగర్ ప్రజలకు తెలిసేలా అందులోని పూర్తి వివరాలను బహిర్గతపర్చాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. ప్రజల ఆస్తులను, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆ ఆస్తులకే ఎసరు పెట్టిన వ్యక్తులకు అన్ని విధాలా అండగా నిలవడాన్ని చూస్తుంటే ఇందులో ఎమ్మెల్యే పాత్ర కూడా ఉందన్న అనుమానాలు కలుగుతోందని, అందుకే భూ బాధితులందరు ఏకమై ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని, భూ బాధితులందరికి బీజేపీ పార్టీ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీజిల్లా బి.జె.వై.ఎం ప్రధాన కార్యదర్శి గుడిపాటి జితేందర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా మాజీ కార్యదర్శి జె. డి. భగవాన్, దళిత మోర్చా మాజీ నగర ఉపాధ్యక్షులు వడ్డేపల్లి సుమన్, బీజేపీ సీనియర్ నాయకులు కామరపు నరహరి, ఉప్పులేటి లక్ష్మణ్, పెండ్యాల రామ్ రెడ్డి, మన్నే శ్యామ్ కుమార్ లు పాల్గొన్నారు.

# దళిత బంధు స్కీమును యధావిధిగా కొనసాగించాలి

**-దళిత బంధు సాధన కమిటీ నాయకులు**

మంథని : గత ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు స్కీమును తీసుకువచ్చారని కొంతమందికి ఇచ్చిన తరువాత ఎలక్షన్ కోడ్ రావడం వల్ల దళిత బంధు స్కీమును అప్పటి ప్రభుత్వం ఆపివేసిందని ఇప్పుడు ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దళిత బంధు స్కీమును యధావిధిగా కొనసాగించి మా దళిత కుటుంబాల అభ్యున్నతికి పాటుపడాలని దళిత బంధు సాధన కమిటీ మంథని నియోజక వర్గం డివిజన్ అధ్యక్షులు ఉట్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పోనగంటి రాజనర్స్ డివిజన్ కోశాధికారి గద్దల శంకర్ డివిజన్ కార్యదర్శి కాదశి తిరుపతి లు రాష్ట్ర ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు.మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించినటువంటి పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులు సామజికంగా ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఈ స్కీమును తీసుకురావడం జరిగిందని, స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంకా కూడా దళితుల కుటుంబాల్లో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న విధంగా మా కుటుంబాలు చిన్నభిన్నమవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచన విధానంతో గత ప్రభుత్వం ఈ స్కీమును తీసుకురావడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 1100 చొప్పున లబ్ధిదారులను కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో లబ్ధిదారుల సెలెక్ట్ అయిన వారిని ఇంటింటికి తిరిగి ఎంక్వయిరీ చేయడం జరిగిందని దానికి మేము అంత కూడా మా యొక్క కుల నివాస ధ్రువపత్రాలు బ్యాంకు జీరో అకౌంట్ తీసి వారికి ఇవ్వడం జరిగిందని, మమ్మల్ని ఎంపిక చేసి యూనిట్కు అర్హులుగా గుర్తించి మా పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి కలెక్టర్ కి పంపించారని తెలిపారు. కలెక్టర్ నుండి సంబంధిత మంత్రికి పంపిస్తే మరల ఎస్సీ కార్పొరేషన్ ఈడి మా యొక్క జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారని దానిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 437 కోట్ల బడ్జెట్ను 33 జిల్లాల కలెక్టర్లకు పంపించారని పేర్కొన్నారు. ఎలక్షన్ కోడ్ కారణంగా ఆగిపోయిన ఈ స్కీమును నిరంతరం కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మంథని నియోజక వర్గం దళిత బంద్ సాధన కమిటీ పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దళిత బంధు సాధన కమిటీ ప్రచార కార్యదర్శి పుల్లూరు తిరుపతి, మంథని మండల ప్రధాన కార్యదర్శి రాజబాబు, గడిపల్లి శ్రీనివాస్, కమాన్పూర్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి రామస్వామి, ఎరుకల శేఖర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ మా వాడే...

## క్రెడిట్ పాట్లలో గులాబీ దళం

అదిలాబాద్ : ప్రజా యుద్ధనౌక గద్దర్‌ను గుర్తిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆయనకు సంగారెడ్డి జిల్లాలోని తెల్లాపూర్‌లో విగ్రహ ఏర్పాటుకు భూమి కేటాయించిన సంగతి తెలిసిందే. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నంది అవార్డులకు గద్దర్ పేరు పెడుతామని ప్రకటించారు. ఈ క్రమంలోనే గద్దర్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ క్రెడిట్ తీసుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. దీంతో గద్దర్ మా వాడే అంటూ క్రెడిట్ పాలిటిక్స్‌కు తెరలేపినట్లు కన్పిస్తుంది.గద్దర్ చనిపోక ముందు గత సీఎం కేసీఆర్‌ను కలిసేందకు రెండు సార్లు ప్రయత్నించారని, అయిన కేసీఆర్ పర్మిషన్ ఇవ్వకుండా 3 గంటలు ప్రగతి భవన్ గేటు ముందు ఎండలోనే కూర్చోబెట్టి అవమానించారని ఆరోపణలు వచ్చాయి. మరోవైపు గద్దర్‌కు కాంగ్రెస్ పార్టీ అప్పటి నుంచి సన్నిహితంగానే ఉంది. గద్దర్ చనిపోయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ కుటుంబానికి అండగా నిలిచారు. అప్పటి ప్రభుత్వం సైతం గద్దర్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం గద్దర్ కూతురుకు టీ కాంగ్రెస్ టికెట్ కూడా కేటాయించింది.ప్రగతి భవన్ ముందు ఎండలో కూర్చోబెట్టి ఘటన ఆరోపణలు.. ఆ మచ్చను తొలగించుకునేందుకు తాజాగా బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తొంది. ఈ క్రమంలోనే మాజీ సీఎం కేసీఆర్ గద్దర్ మంచి మిత్రులని కేసీఆర్ మొదటిసారిగా సీఎం అయినప్పటి వీడియోలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోస్ట్ చేశాయి. ఆ వీడియోలో గద్దర్, కేసీఆర్ పక్కనే కూర్చుని మీడియాతో మాట్లాడుతున్న సందర్భం. ఇది వారి స్నేహం అంటూ పార్టీ శ్రేణులు ప్రచారం చేస్తున్నాయి.ఇటీవల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఓ ప్రముఖ చానల్‌లో గద్దర్ గురించి మాట్లాడారు. 'గద్దర్ అన్నను ఎవరు మిస్ గైడ్ చేశారో.. గద్దర్ అన్న కేసీఆర్‌ను కాలవాలనుకుంటే వందకు వంద శాతం ప్రగతి భవన్ ద్వారాలు తెరిచే ఉంటాయి. ప్రగతి భవన్‌కు ముందు ఆయన కుర్చున్నారనేది కేసీఆర్‌ను బద్నాం చేయడానికే. దళిత బంధు కార్యక్రమం సమయంలో గద్దర్ చేత ప్రారంభించాలని అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ని కేసీఆర్ పంపితే గద్దర్ రాలేదు. నా దగ్గర ఆ ఫోటోలు ఉన్నాయి' అని రసమయి వ్యాఖ్యలు చేశారు. అయితే గద్దర్ వ్యవహారంలో కాంగ్రెస్‌కు ఉన్న పాజిటీవ్‌ను బీఆర్ఎస్ తమవైపు తిప్పుకునే ప్రయత్నాలకు బీఆర్ఎస్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.



## హ్యాండ్ బాల్ పోటీలలో జె ఎన్ టి యూ విద్యార్థులకు రెండవ స్థానం

కూకట్ పల్లి, ఫిబ్రవరి 06, ప్రజా కలం ప్రతినిధి:
హైదరాబాద్ అనురాగ్ యూనివర్సిటీ లో ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3 వరకు జరిగిన హ్యాండ్ బాల్ బాయ్స్ పోటీలలో హైదరాబాద్ జె ఎన్ టి యూ కాలేజీకి చెందిన క్రీడాకారులు పోటీలో రెండవ స్థానం లో నిలిచారు. గెలుపొందిన క్రీడాకారులకు సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డా దిలీప్ అభినందనలు తెలియజేశారు. అలాగే స్పోర్ట్స్ ఫిజికల్ డైరెక్టర్ డా నల్ల గొండ అశోక్ క్రీడాకారులకు పట్టుదలతో శిక్షణ ఇచ్చారని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించి, మంచి శిక్షణ ఇచ్చి క్యాంపస్ కు రెండవ స్థానం దక్కటంలో కీలక పాత్ర పోషించిన అశోక్ కు కాలేజీ ప్రిన్సిపాల్ డా కె విజయ కుమార్ రెడ్డి తో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఇండ్ల మధ్య ఉన్న బాయ్స్ హాస్టల్ ను తొలగించాలని స్థానికుల విజ్ఞప్తి

కూకట్ పల్లి, ఫిబ్రవరి 6, ప్రజా కలం ప్రతినిధి:



కూకట్ పల్లి బాగ్ అమీర్ లోనీ శ్రీ లక్ష్మీ పీజీ ఫర్ మెన్స్ హాస్టల్ కారణంగా స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే బాయ్స్ హాస్టల్ ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్ల మధ్యలో అనుమతికి మించి కట్టిన బిల్డింగ్ లో పార్కింగ్ కూడా స్థలం లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్నారు. దానితో హాస్టల్లో ఉన్న యువకులు తమ వాహనాలను రోడ్లమీద పార్క్ చేసి స్థానిక ప్రజలకు, వచ్చి పోయే వారికీ ముఖ్యంగా ఆడవారికి ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నారు. అదే కాకుండా రాత్రి వేళలో మద్యం సేవించి, పక్క బిల్డింగ్ ల పైకి మరియు బిల్డింగ్ పైనుంచి కిందికి మందు బాటిల్స్ ని రోడ్డు పైకి విసిరేస్తున్నరని, ఇదేంటని బిల్డింగ్ ఓనర్ ని పిలిచి హాస్టల్ మేనేజ్మెంట్ తో మాట్లాడుతుంటే స్థానిక గ్రామ పెద్దలపై హాస్టల్ లో ఉంటున్న యువకులు తిరగబడుతున్నారు. కాబట్టి దీనిపై స్థానిక రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రహదారి భద్రత ప్రతి ఒక్కరి భాధ్యత

విశాఖ మర్రిపాలెం, ఫిబ్రవరి 06, (ప్రజా కలం).... జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా తేదీ 06.02.2024 న ప్రధాన జంక్షన్ ఐన హనుమంతువాక వద్ద రవాణా శాఖా మరియు పోలీసు సిబ్బందితో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన ప్లే కార్డులతో వాహన చోదకులకు ప్రతి ఒక్కరు రహదారి



భద్రతను పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది. ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని, నాలుగు చక్రముల వాహనాలను నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించి నడపాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ నీ పాటించాలని, మద్యం సేవించి వాహనాన్ని నడపకుడదని, వాహనాన్ని అతి వేగంగా నడపకూడదని, వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనముల తనిఖీదారులు ఐ వేణుగోపాలరావు, బుచ్చిరాజు, మన్మోహన్, ఐ మాధవి, రాజా రావు, సహాయక మోటారు వాహనముల తనిఖీదారులు శిరీష దేవి, శిరీష, కె సుమన్ కుమార్, శ్రీనివాస యాదవ్, పాల్గొన్నారు.

## మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

**- రాచకొండ సిపి సుధీర్ బాబు**

**- మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి**

హైదరాబాద్ : బాలికలను, మహిళలను వేధించే పోకిరిలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షిటీం డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ వారిని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షి టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు మంగళవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 108 మందిని (మేజర్స్-67 , మైనర్స్ -41)× షీ టీమ్స్ అరెస్టు చేసినారు. వారికి ఎల్బి నగర్ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు )లో కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల 16 నుండి 31 వరకు 133 పిర్యాదులు అందినాయని, రాచకొండ మహిళ రక్షణ విభాగం అధిపతి టి. ఉషా విశ్వనాథ్, డి.సి.పి, గారు తెలిపారు. ఫిర్యాదుల పై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు.

## ఖబార్దార్ బాల్కన్ సుమన్ నోరు అదుపులో పెట్టుకో బిడ్డా

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్**



గజ్వేల్:06 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి ) ఖబార్దార్ బాల్కన్ సుమన్ నోరు అదుపులో పెట్టుకో నీ చెప్పు నీ మదం అనున్నది, అధికారం కొలిపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన బీఆర్ఎస్ నాయకులకు నీకు అధికార మదం ఇంక పోలేదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ హెచ్చరించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ బాల్కన్ సుమన్ కేసీఆర్ కుటుంబ మోచేతి నీళ్ల తాగి, కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా వ్యహరిస్తూ కేసీఆర్ కుటుంబాన్ని మీ మంత్రులను ఊసలు లెక్కపెట్టాల్సి వస్తుంది బిడ్డ బాల్కన్ సుమన్ ఖాబర్దార్, ని సొంత నియోజకవర్గం చెన్నూర్ లోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పిన నీకు అధికార మదం పోలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శ చేయడం ని స్థాయిని మరచి మాట్లాడుతున్నావు, ని కుటుంబ సభ్యులతో మానసిక వైద్యునికి చూపించుకోవాలని హెచ్చరించారు.

గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు, యన్ యస్ యూ ఐ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు నిన్ను గ్రామాల్లో తిరగనివ్వరని గుడ్డలు ఊడదీసి కొడతారని హెచ్చరించారు. వీరితో పాటుగా కొత్తపల్లి బాలగౌడ్, కొడకండ్ల బాలు తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా పదవీ బాధ్యతలు చేపట్టిన యం.మురళి



గజ్వేల్:06 ఫిబ్రవరి 2024
( ప్రజా కలం ప్రతినిధి )
గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన యం.మురళి మంగళవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించి గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ గురించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మరియు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించే విధంగా మోటివేట్ చేయాలని తెలిపారు. గజ్వేల్ పట్టణ ప్రజలకు వ్యాపారస్తులకు వాహనదారులకు ట్రాఫిక్ నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల పదిహేను వరకు రహితి ప్రకటించినందున పెండింగ్ ఉన్న వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు

## జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి కి సాదర స్వాగతం

విశాఖ గోపాలపట్నం, ఫిబ్రవరి 06, (ప్రజా కలం).... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం విశాఖపట్నం చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్, రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. అక్కడ నుంచి ఆయన నేరుగా ప్రత్యేక వాహనంలో స్థానిక ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకున్నారు. దేవులపల్లి అమర్ విశాఖలో మూడు రోజుల పర్యటనలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అధికార, రాజకీయ ప్రముఖులను కలుసుకుంటారు



## సమస్యలపై సిఎం కు వినతిపత్రం అందించిన ఆడారి

**-తక్షణమే స్పందించిన సి ఎం జగన్ మోహన్ రెడ్డి**

**-బెహరా తో సమస్యల ప్రాంతాలను పరిశీలించిన ఆర్డిఓ**

విశాఖ గోపాలపట్నం, ఫిబ్రవరి 6, (ప్రజా కలం).... పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త APMSMEDC చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ 91,92 వార్డులలో పలు సమస్యలపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి



తీసుకువెళ్లారు. దీంతో సిఎం స్పందించింది నగర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ మేరకు జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు తొ కలసి ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ సమస్యల ప్రాంతాల్లో పర్యటించారు. వెంకటాపురం ఐదు మదాల దగ్గర రోడ్డు, శ్రీరామ్ నగర్ డ్రైనేజీ, బాజీ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి స్మశానం వరకు రోడ్డు, పాత గోపాలపట్నం జువాలమ్మ కాలనీ లో నివసిస్తున్న ప్రజలు ఇళ్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉ ండుటకు ఆర్డీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, కంపర కోటేశ్వరరావు, పిఎన్ రాజు, బల్లంకి వెంకట్రావు, ధవళ మోహన్, కరణం కన్నారావు, ఇవి రమణ, గొంతిన నాగరాజు, గొంతిన జగదీష్, అభిరామ్, సీతారాం, బాలు, లోకేష్ రెడ్డి, ఓ అప్పలరాజు, కడితిరాజు, సీరపు రెడ్డి, నానాజీ, ఇ. సత్యనారాయణ, భాస్కర్ రావు, బండి శ్రీను, ఆర్పీలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం - ఆంధ్రకు విస్తృత ప్రచారం కల్పించాలి

**బ్రాండింగ్ కమిటీ సమావేశంలో ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్**



విశాఖ, జనవరి 06, (ప్రజా కలం).... గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు మరింత అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం - ఆంధ్ర రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా జరిగే ఆడుదాం - ఆంధ్ర పోటీలకు సంబంధించిన ప్రచార ఏర్పాట్లపై మంగళవారం ఉదయం ఏడీసీ తన ఛాంబర్లో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాప్, క్రీడాప్రాధికార సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ, జీవీఎంసీ జోనల్ కమిషనర్లు, ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన కూడళ్లలో, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో హోర్డింగులు, జెండాలు, బిల్ బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు దూర ప్రాంతాల నుంచి వస్తారు కాబట్టి వారికి స్వాగతం పలుకుతూ నగరం ప్రారంభంలో ఆనందపురం, అనకాపల్లి, గాజువాక, అగనంపూడి ప్రాంతాల్లో హోర్డింగులు పెట్టాలని సూచించారు. రైల్వే, బస్ స్టేషన్లలో వెల్కం కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అక్కడ కూడా ఆడుదాం - ఆంధ్ర క్రీడా విశేషాలను తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. క్రీడాకారులు బస చేసే చోట నుంచి క్రీడా మైదానాలకు వచ్చే దారుల్లో ప్రధానంగా ఫ్లెక్సీలు, హోర్డింగులు ఉ ండేలా చూసుకోవాలని చెప్పారు. ఎయిర్ పోర్టు నుంచి పీఎం పాలెంలోని ఏసీఏ క్రికెట్ స్టేడియం వరకు రోడ్లకు ఇరువైపులా, మధ్యలో ఆడుదాం - ఆంధ్ర విశిష్టతలను తెలుపుతూ హోర్డింగులు, బిల్ బోర్డులు, ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బస్సులపై ట్రాన్సిస్ట్ మోడల్లో స్ట్రిప్స్ పెట్టాలని దానికి సంబంధించిన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో బ్రాండింగ్ కమిటీలోని సభ్యులు, ఆయా జోన్ల కమిషనర్లు, శాప్, క్రీడాప్రాధికార సంస్థ అధికారులు సంయుక్త పర్యటన చేసి తనకు నివేదించాలని ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ సమీక్షలో భాగంగా అధికారులను ఆదేశించారు. సమావేశంలో శాప్ డీడీ రమణ, డీఎస్డీవో జూన్ గ్యాలియెట్, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్, వివిధ జోన్ల కమిషనర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్స్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న తెప్పోత్సవం ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈవో



విశాఖ సింహాచలం, ఫిబ్రవరి 06, (ప్రజా కలం).... శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం నందు ఈనెల 9వ తేదీన పుష్య బహుళ అమావాస్య సందర్భంగా కొండ దిగువ వరహా పుష్కరిణి నందు శ్రీ స్వామివారి తెప్పోత్సవం అత్యంత వైభవముగా జరుపబడని ఈవో శ్రీనివాసమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా అవసరమైన ఏర్పాట్లను ఏసీపి అన్నెపు నరసింహమూర్తి, డీఈవో సుజాత, ధర్మకర్తలు, మరియు పలు శాఖల ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 9వ తేదీన జరిపే తేప్పోత్సవమునకు ఉ దయం 7 గంటల నుండి 8 గంటల వరకు కోనేరు వద్ద సంప్రోక్షణ కార్యక్రమం జరునని 4 గంటల నుండి 4:30 నిమిషాలకు శ్రీ స్వామివారు మెట్ల మార్గం ద్వారా బయలుదేరి తొలి పావంచ కు చేరుకుంటారు 4:30 ని నుండి 5 గంటలకు వరకు శ్రీ స్వామి వారి తొలి పావంచకు చేరుకుంటారు 5గం నుండి 5:30 వరకు శ్రీ వరాహ పుష్కరిణి వద్ద వేదికపై వైదిక కార్యక్రమంలో దర్శనములు హంస వాహనంపై శ్రీ స్వామివారి తెప్పోత్సవం ప్రారంభం.

6:30 నుండి కోనేరు మండపంలో పూజా కార్యక్రమంలో 7:15 నిమిషాల నుండి 7:30 కు కోనేరు మండపం నుండి శ్రీ స్వామివారి ఉద్యాన మండపమునకు చేరుకుందురు 7:30 నుండి 8:00 వరకు ఉద్యాన మండపం నందు ఆరాధన 8:15 నిమిషాల నుండి సర్వజన మనోరంజనివాహనపై గ్రామ తిరువీధి అనంతరము పైడితల్లి అమ్మవారి ఆలయం మీదుగా తొలి పావంచ మార్గం ద్వారా కొండపైకి చేరుకుంటారని ఈవో శ్రీనివాసమూర్తి తెలియజేశారు ఈ సందర్భంగా వివిధ డిపార్ట్మెంట్లతో ఈవో కార్యాలయం నందు పలు అంశాలపై అనగా గజ ఈతగాళ్ళ ఏర్పాటు, హంసవహనము అలంకరణ, ప్రత్యేక పుష్పాలంకరణలు ఉద్యానవన మండపము తొలి పావంచ పుష్పాలంకరణలు, విద్యుత్ మరియు మంచినీటి ఏర్పాట్లు శానిటరీ ఏర్పాట్లు సంప్రోక్షణ కార్యక్రమానికి ఏర్పాట్లు ప్రసాదములు ఏర్పాట్లు పై మాట్లాడారు. ఈ కార్యక్రమం అత్యంత వైభముగాజరిపిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి తెలియజేశారు. ఈ సమావేశమునకు వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు ఏఈఓ లు భ్రమరాంబ, నర్సింగరావు పర్యవేక్షణ అధికారులు రమణ ఏ ఈ బాబ్జి పి ఆర్ ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక



సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6:సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో నిర్మాణం చేపబడుతున్న శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణ కమిటిని శ్రీ సీతా,రామాచంద్ర) స్వామి దేవాలయం నందు విశ్వబ్రాహ్మణులు అందరూ కలిసి సమావేశ ఏర్పాటు చేసినారు ఇట్టి సమావేశంలో దేవాలయ నిర్మాణ కమిటిని అందరి ఏక అభిప్రాయంతో నిర్మాణం కమిటి ఎన్నుకోవడం జరిగినది.

దేవలయ నిర్మాణ కమిటి.

గౌరవ అధ్యక్షులు:– దేవరకొండ. శంభయ్యాచారి, చేపూరి నరసింహ చారి ధర్మారి వెంకటేశ్వర్లు చెన్నుమలు . పిచ్చయ్యాచారి, సోమవరపు శ్రీనివాసాచారి, చేపూరి దేవరకొండ. అమరయ్యాచారి

4. అధ్యక్షులు :– కడవెండి. వెంకటచారి తండ్రి ఆదెయ్య చారి

2. ఉపాధ్య క్షులు: – కడవెండి. పరిపూర్ణాచారి, సోమవరపు వీరనరేష్, చెన్నుమల్లు నర్సింహాచారి. , కడవెండి వెంకటాచారి తండ్రిరామయ్య చారి, సోమవరపు.ఓంకారం చారి

2. ప్రధాన కార్యదర్శి:– సోమవరపు వెంకటచారి

4. సహాయ కార్యదర్శి:– వెల్లంకి వెంకటేశ్వర్లు, కడపెండి. విశ్వరూపాచారీ,దేవరకొండ. వెంకటచారి తండ్రి అమరయ్యచారీ

3. కోశాధికారి':– – ఉప్పల లక్ష్మినరసయ్య కార్యవర్గ సభ్యులు:– చేపూరి నరేష్ గుండోజు రమాకాంత్ చారి,సూరోజు శ్రీనివాస చారి, చేపూరి వంశీ సోమవరపు వెంకట బ్రహ్మాచారి సూరోజు మధు, పోలోజు వసంత చారి, చేపూరి బాబుసూరోజు బ్రహ్మాచారి ఇనుగుర్తి పిచ్చయ్య చారి,సోమవరపు నాగయ్య చారి సోమవరపు వెంకటాచారి సోమవరపు గోపి సోమవరపు చందు ఇనుగుర్తి పిచ్చయ్య చారి, శ్రీకాకోళ. పోతులూరయ్య చారి కాగితాల సతీషు,చేపూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు. అందరి సహాయ సహకారములు అందిస్తామని, దాతలు సహాయముతో దేవాలయ నిర్మాణము పూర్తి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు

## బూడిద నాగరాజు జన్మదిన వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (ప్రజా కలం ప్రతినిధి) యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 6 యాదగిరిగుట్ట మండలంలో మున్సిపాలిటీ పరిధిలో యాదగిరి పల్లె చెందిన బూడిద నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో జన్మదిన వేడుకల్లో



పాల్గొని కేక్ కట్ చేసి బూడిద నాగరాజును సామాజిక కార్యక్రమాలు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారని ప్రజల సేవ చేసే కార్యకర్త అయినా నాయకులైన ప్రజల మధ్యలో నిలుస్తారని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ రాబోయే కాలంలో మరిన్ని కార్యక్రమాలు మరిన్ని ప్రజాసేవ కార్యక్రమాలు ప్రజలకు అందించాలని బూడిద నాగరాజును అభినందిస్తూ జన్మదిన వేడుకలు మరిన్ని చేసుకోవాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నాటి యువతరమే కాంగ్రెస్ పార్టీ కి సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్ యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముత్యాల మల్లేష్ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ సోషల్ మీడియా కన్వీనర్ గుండ్ల నరేష్ కుమార్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బూడిద మధు ఆకుల గణేష్ పరిగి రామ్ చందర్ దొమ్మాట శేఖర్ పాల్గొన్నారు

## మతిస్థిమితం లేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు

### -ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ( ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 6 యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మంగళవారం బీర్ల ఐలయ్య నివాసంలో మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య బాల్క సుమన్ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అంచుత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీనేతలపై లేనిపోని ఆరోపణ చేస్తే చూస్తూ ఊరుకునేలేదని ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వం ప్రజల కోరుకున్న ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సుబ్బండ వర్గాలకు దగ్గరవుతున్న ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక అనేక అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారి నోరు అదుపులో పెట్టుకొని లేని వారిని చూస్తూ ఊరుకునేలేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరిగుట్ట మాజీ ఉపసర్పంచ్ గుండ్ల భరత్ కుమార్ గౌడ్ మందారపు బిక్షపతి గౌడ్ ఎరుకల ఎమ్మెల్యే గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు



## ట్రాఫిక్ రూల్స్ పై పింగిలి కాలేజీ విద్యార్థులతో అవగాహన ర్యాలీ.. ట్రాఫిక్ సిఐ సుజాత



హనుమకొండ ఫిబ్రవరి 6 ప్రజా కలం ప్రతినిధి

నేషనల్ రోడ్డు సేఫ్టీ ప్రమాదాలను నివారించడంలో భాగంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏసీపి భోజరాజు మరియు కాజిపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సహకారంతో ఫాతిమా బస్సు స్టాప్ నుండి మదర్ థెరిసా జంక్షన్ వరకు పింగిలి మహిళా డిగ్రీ కాలేజీ 300 మంది విద్యార్థులతో ట్రాఫిక్ పై అవగాహన ర్యాలీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కాజిపేట్ ట్రాఫిక్ సి.ఐ సుజాత మాట్లాడుతూ బుల్లెట్ బండికి సౌండ్ వచ్చే సైలెన్సర్ వాడకూడదని షోరూం నుండి వచ్చిన సైలెన్సర్నే వాడాలని , మరియు అన్ని రకాల వాహనదారులకు తప్పకుండ లైసెన్స్ కలిగి ఉండాలని, తమ వాహనాలకు సంభందిచిన అన్ని డాక్యుమెంట్స్ ఉండాలని, వాహనాలపై పరిమితి కి మించి ప్రయాణించరాదని తమ వాహనాల నెంబర్ ప్లేట్ ముందు మరియు వెనుకవైపు నంబర్లు ఉండాలని బుల్లెట్ బండ్లతో శబ్దం, స్టంట్స్ మరియు రైడింగ్ చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా ,దురుసుగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లా పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని సీఐ సుజాత అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు మొగిలి గౌడ్ రామారావు మరియు పింగిలి కాలేజీ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

## జనగామ పట్టణంలో భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ ఫిబ్రవరి 6 ప్రజా కలం ప్రతినిధి

లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా కేంద్రం ఆసరాగా నిలుస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డిజిపీ రవి గుప్తాతో అడిషనల్ డిజిపీలు షికా గొయల్, మహేష్ భగత్ తో కల్సి వర్చువల్ ద్వారా జనగాంలో నూతనంగా నెలకొల్పబడిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య మరియు డిసిపీ సీతారాం తో కల్సి శిలా ఫలాకాన్ని ప్రారంబిచారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ భరోసా కేంద్రం వనితీరును తెలియజేస్తూ లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని భాదితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య, ఆర్థిక సహకారాన్ని అందించబడుతుంది. వీటితో పాటు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అవసరమనుకుంటే బాధితులకు భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పించబడటంతో పాటు బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారన్ని అందించడం జరుగుతుందని ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బంది తో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబందించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారని బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, జనార్ధన్ రెడ్డి, కృష్ణ తో పాటు వెస్ట్ జోన్ కు చెందిన ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, భరోసా కేంద్రం సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి

### ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలపాలి. మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం

### సానుకూలంగా స్పందించిన మంత్రి

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఫిబ్రవరి 6:, భద్రాచలం సొసైటీ ద్వారా తీసుకున్న రైతు రుణాలను మాఫీ చేయాలని రెండు రాష్ట్రాల విభజన వలన రెండు ప్రభుత్వాలు ఈ రుణాలు మాఫీ చేయలేదని పంటల నష్టం, గోదావరి వరదల కారణంగా రైతులు నష్టపోయారని కావున రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రుణాలు మాఫీ చేయాలని ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని, ఇతర సమస్యల మీద మంత్రికి వినతి పత్రం ద్వారా అభ్యర్థించడం జరిగింది. ఇందుకు మంత్రిగారు సానుకూలంగా స్పందించారు. మంత్రి గారిని కలిసిన వారిలో శ్రీ ఎస్ ఏ రసూల్ శ్రీ కిలారి వెంకటేశ్వరరావు, శ్రీ ఏలూరు వెంకటేశ్వరరావు, శ్రీ రావి మాధవరావు, శ్రీ డాక్టర్ నానుపల్లి సత్యం, శ్రీ దుద్దుకూరి సాయిబాబా, శ్రీ బండారు శరత్ బాబు, శ్రీ చెన్ను బోయిన వెంకటేశ్వర్లు, శ్రీ ఎన్ శ్రీకాంత్ మంత్రి గారిని కలిసిన వారిలో ఉన్నారు.



## రక్తదానం మహాదానం

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6

దగ్గుపాటి సుశీల రాజారత్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురు కి రక్తదానం చేశామని ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణానికి చెందిన వెంకటమ్మ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ చేరగా డాక్టర్ బ్లడ్ తక్కువ ఉందని చెప్పడంతో బాధితులు డిఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు కి ఫోను చేసి బి పాజిటివ్ రక్తం కావాలని చెప్పటంతో వెంటనే స్పందించి గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన వట్టికూటి సురేష్ కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించి కోదాడ బ్లడ్ బ్యాంక్ వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. రక్త దాత సురేష్ కు ట్రస్ట్ తరఫున .ధన్యవాదాలు తెలియజేశారు.రక్తదానం చేయండి మరొకరికి ప్రాణదాతలు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల వెంకన్న,దగ్గుపాటి బాబురావు ట్రస్ట్ చైర్మెన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు సూర్యాపేట జిల్లా లో మంత్రుల పర్యటన....

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6

తెలంగాణ రాష్ట్ర మంత్రులు బుధవారం సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్, కోదాడ నియోజకవర్గాలలో పర్యటించానున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మొదటగా హుజుర్ నగర్ 100 పడకల హాస్పిటల్ ను పరిశీలించి అనంతరం నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యాశాలాల్లో మౌలిక వసుతులపై సమీక్ష నిర్వహించడం జరుగుతుంది. అనంతరం హుజుర్ నగర్ నుండి కోదాడ చేరుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో భోజన విరామం అనంతరం కోదాడ లోని 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యాశాలాల్లో మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించి సాయంత్రం హెలికాప్టర్ లో హైదరాబాద్ బయలు దేరతారని మంత్రి ఉత్తమ్ పి ఆర్ ఓ కిష్టపాటి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ సెలెక్షన్ కమిటీ చైర్మెన్ గా కర్నాటి తరుణ్ రెడ్డి

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6


గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ అభివృద్ధికి విశేష కృషి చేసిన సూర్యాపేట జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్నాటి తరుణ్ రెడ్డి ని రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ సెలెక్షన్ కమిటీ చైర్మెన్ గా నియమిస్తున్నట్టు రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణం గణేష్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి మంగళపల్లి ప్రవీణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపిక వచ్చే నాలుగు సంవత్సరాల వరకు ఉంటుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా తరుణ్ రెడ్డి మాట్లాడుతూ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ప్రతినిధులకు కృతజ్ఞత తెలియచేస్తూ జాతీయ స్థాయిలో తెలంగాణ రగ్బీ క్రీడాకారులు,రగ్బీ జట్టు మంచి ఫలితాలు రాబట్టేలా క్రీడాకారులను తీర్చిదిద్దుతానని, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించే దిశగా కృషిచేస్తానని,రగ్బీ జట్ల ఎంపికలో నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రతిభ ఉన్న క్రీడాకారినిలు, క్రేదాకారులను ఎంపిక చేస్తానని ఈ విషయంలో ఎవరి ఒత్తిడిలను లెక్క చేయనని ఆయన తెలిపారు.తరుణ్ రెడ్డి రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ సెలెక్షన్ కమిటీ చైర్మన్ అయినందుకు హర్షం వ్యక్తం చేసిన వారిలో తెలంగాణ రబ్బి అసోసియేషన్ సభ్యులు, వివిధ జిల్లా సెక్రెటరీలు క్రీడాకారులు అభినందనలు తెలిపారు.



## నల్గొండ ఎంపి బరిలో మంత్రి వెంకట్ రెడ్డి కూతురు?

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6

తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూతురు శ్రీనిధి రెడ్డి నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గా బరిలో నిలువను న్నట్లు తెలుస్తుంది. ఇటీవల ఏ ఐ సి సి లోకసభ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే ఈక్రమంలో పోటీలో ఎవరైతే బాగుంటుంది అనే విషయం పై ఏ ఐ సి సి సర్వేలు చేయించినట్లు సమాచారం అనూహ్యంగా శ్రీనిధి రెడ్డి పేరు తెరపైకి వచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో టాక్



## బి ఆర్ యస్ రాష్ట్ర సమావేశానికి తరలిన నాయకులు

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6

హైదరాబాద్ లో మంగళవారం జరుగుతున్న భారత రాష్ట్ర సమితి ముఖ్యనాయకుల సమావేశానికి హుజుర్ నగర్ నియోజకవర్గం నుండి పలువురు నాయకులు తరలి వెళ్లారు. వారిలో జడ్పి టీసి జగన్ నాయక్, మాజీ యం పి పి మూడవత్ కొండా నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్, అధికార ప్రతినిధి రామావత్ రవీందర్ నాయక్, భీల్యా నాయక్ తండా మాజీ సర్పంచ్ కోటా నాయక్ తదితరులు ఉన్నారు.



# మేడిపల్లిలో ప్రభుత్వ స్థలాలకు రక్షణ కరువైంది

**- ఆర్.ఐకి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టింపు లేదు**

**- రక్షించాలని ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసిన జిల్లా డీసిసి ప్రధాన కార్యదర్శి గణేష్**

మేడిపల్లి (ప్రజా కలం):

మేడిపల్లి మండల పరిదిలోని ప్రభుత్వ స్థలాలకు రక్షణ కరువైందని జిల్లా డీసిసి ప్రధాన కార్యదర్శి శృంగారపాటి గణేష్ అన్నారు.మంగళవారం ఎమ్మార్వోను కలిసి మండల పరిధిలోని ప్రభుత్వ స్థలాలను కాపాడలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.అనంతరం గణేష్ మాట్లాడుతూ మేడిపల్లి సర్వేనంబర్ 103లో పేదలమని చెప్పి ఓ వ్యక్తి 60 గజాల స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టడమే కాకుండా ఇదే అదునుగా భావించిన అతను దానిని




ఆనుకొని ఉన్నా మరో 200 వందల గజాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నాడని,దీనిపై పలుమార్లు ఆర్.ఐ నాగవల్లికి ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని వాపోయారు.మేడిపల్లి గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలో ప్రభుత్వ స్థలాల జోలికి ఎవరు వెళ్లలేదని,ఒకవేల వెళ్లిన వారిపై కబ్జా కేసులు నమోదు చేసేవారని అన్నారు.కానీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన అనంతరం కబ్జాల పర్వం ఎక్కువైందని వాటిని రక్షించే వారు కరువయ్యారని,అధికారులు సైతం మాకేమి పట్టనట్లు వ్యవహిరించడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి,బీఆర్ఎస్ ఎస్టీ సెల్ దేవిసింగ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటపాక కుమార్,బొట్టుమంచి సునీల్,నాయకులు సుక్క జయేందర్,భరత్ తదితరులు పాల్గొన్నారు. కబ్జాలపై ఖచ్చితంగా చర్యలు ఉంటాయి - మేడిపల్లి ఎమ్మార్వో హసీనా : మండల పరిదిలో ప్రభుత్వ స్థలాలు ఎవరు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎమ్మార్వో తెలిపారు. గత కొన్ని రోజుల నుండి కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను కూల్చి వేశామని దీనిలో ఎవరు అతితులు కాదన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో పుస్తకాల పంపిణీ

గజ్వేల్ నియోజకవర్గం: 06 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో కొండ బాలకృష్ణ, మరియు కొండ బాబు కూతురు జన్మదిన సందర్భంగా కొండ బాలకృష్ణ చేబర్తి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు నోటు



పుస్తకాలు, పెన్సిల్లు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణ%శీ%లో చెట్లు నాటారు. ఈ సందర్బంగా బాలకృష్ణ మాట్లాడుతూ పాఠశాలకు మరియు విద్యార్థులకు సహాయం చేయడం వలన ఎంతో సంతృప్తి కలుగుతుందని, నేను కూడా ఇదే పాఠశాల లో చదువుకున్నానని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, పాఠశాలకు, విద్యార్థులకు నా వంతు తోచిన సహాయం ఎల్లవేళలా చేస్తానని,విద్యార్థులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, స్వాతి, జ్యోతి, సుదీష్ణ, గ్రామ యువకులు చిన్ని కృష్ణ,బొమ్మని నరేష్, కొండ బాబు, లింగని మహేందర్,తదితరులు ఉన్నారు.

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

## పట్టించుకోని జిల్లా విద్యాధికారి

మెదక్ ఫిబ్రవరి 06(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లాలోని పలు మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో కొందరు ఉపాధ్యాయులు సమయపాలన పాటించలేకపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటూ చిట్ ఫండ్,జీవిత బీమా ఏజెంట్లు, రియల్ స్టేట్ వ్యాపారాలు చేసుకుంటూ పాఠశాలలకు రాకుండా జీవనం గడుపుతున్నారు.పాఠశాలలకు విలేకరులు సందర్శించిన సమయంలో కొందరు ఉపాధ్యాయులు రాలేరని ప్రశ్నిస్తే ఇప్పుడే వెళ్లారని తలనొప్పి ఉందని సెలవు పెట్టారని విద్యాధికారి దగ్గరికి వెళ్లారని సమాధానాలు చెబుతున్న తోటి ఉపాధ్యాయులు.పాఠశాలల విషయమై విద్యాధికారి దృష్టికి తీసుకువెళ్తే ఆ విద్యాధికారి ఏ పాఠశాలలో రాలేరని వివరాలు తెలుసుకొని ఫోను చేసిన విలేకరుల నెంబర్లు గొప్పంగా ఉంచవలసింది పోయి,ఆ పాఠశాలల ఉపాధ్యాయులకు పంపించి ఫోన్ చేయిస్తున్నారు.విద్యాధికారికి చదువులు చక్కదిద్దవలసింది పోయి డుమ్మాలు కొట్టే ఉపాధ్యాయులకు సహకరిస్తున్నట్టు కనపడుతుంది.విద్యార్థులకు ఆధార్ కార్డులు తీయాలని ప్రభుత్వం లక్షలు వెచ్చించి కిట్లను ఏర్పాటు చేసిన,పని చేస్తలేవు అని సమాధానం చెబుతూ సమయం గడుపుతున్నారు.ఇకనైనా జిల్లా కలెక్టర్,విద్యా శాఖ మంత్రి స్పందించి విద్యార్థుల భవిష్యత్తుని గ్రహించి పాఠశాలలు ప్రతిరోజు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# ప్రత్యేకాధికారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పంచాయతీల పాలన నిర్వహించాలి: కలెక్టర్ గౌతమ్




మేడ్చల్ మల్కాజ్గిరి, కలెక్టరేట్: ఫిబ్రవరి 06 (ప్రజా కలం ప్రతినిధి)

గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు వారి విధులను, బాధ్యతలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వర్తించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, ప్రత్యేక అధికారులకు సూచించారు. మంగళవారం నాడు జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారుల శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలకు, జిల్లా అధికారులను, మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, వీరు బాధ్యతలు కూడా స్వీకరించారని తెలిపారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు అందరు నూతన పంచాయితీరాజ్ యాక్ట్ 2018పై స్పష్టమైన అవగాహన పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలను సక్రమంగా నిర్వహించే గురుతర బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉంచిందని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. గ్రామపంచాయతీ నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గ్రామ పంచాయతీల సక్రమ నిర్వహణకు సీనియర్ అధికారులను సైతం గ్రామపంచాయతీ అధికారులుగా నియమించడం జరిగిందని, ప్రత్యేక అధికారులు సర్పంచుల కన్నా ఇంకా జాగ్రత్తగా గ్రామపంచాయతీల విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రత్యేక అధికారులుగా నియామకం అయినందున పంచాయితీ శాఖ అధికారాలు, విధులు తెలుసుకోవాలని, క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా వివిధ దశలలో వున్న అభివృద్ధి పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామాలలోని యువతను అభివృద్ధి పనులలో భాగస్వామ్యం చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. పంచాయితీ రాజ్ చట్టంలో సూచించిన విధంగా క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనులు నిర్వహించాలని, గ్రామ పంచాయితీ సెక్రటరీ, సిబ్బంది సమన్వయంతో ప్రజల అవసరాలను తీర్చాలని, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి రెండు నెలలకు జరిగే గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు అధ్యక్షత వహించి ఆదాయ వ్యయాలపై సమీక్షించాలని, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపొందించి గ్రామ సర్పంచ్ పోర్టల్ లో నమోదు చేయాలని, 100 శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మేడ్చల్ జిల్లా హైదరాబాద్ కి దగరగా వుంది అభివృద్ధి చాల వేగవంతము గా ఉంటుంది కావునా గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించినారు మండల కేంద్రాలు, మేజర్ గ్రామపంచాయతీలలో భూములను కాపాడటంలో ప్రత్యేక దృష్టి సారించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయితీల ఆస్తులను పరిరక్షించాలని, లేఅవుట్లను పరిశీలించాలని, తప్పనిసరిగా లే అవుట్లో పది శాతం గ్రామ పంచాయితీకి చెందేలా చూడాలని అన్నారు. నిబంధనల ప్రకారమే బిల్డింగ్ అనుమతుల ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఉపాధి హామీలో గ్రామాల అవసరాలకు అనుగుణంగా ఎక్కువ పనులు చేపట్టేలా, ఎక్కువ మందికి పనులు కల్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ సంబంధించిన 7 రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించబడేలా చూడాలని, అలాగే గ్రామ పంచాయితీలలో జరిగిన పనులకు సంబంధించి రికార్డులు ఆడిట్ చేయించాలని, ప్రతి నెలా సిబ్బంది జీతాలు, సిసి బిల్లులు, ట్రాక్టర్, ట్రాలీ పేమెంట్స్ చెల్లించేలా చూడాలని తెలిపారు. గ్రామ పంచాయితీల ఆదాయ మార్గాలను పరిరక్షించాలని, రిజిష్టర్స్ నిర్వహించాలని, వచ్చే నిధులలో పారిశుద్యం, తాగునీటిపై నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయితీల నిర్వహణలో భాగంగా నీటి సరఫరా, పారిశుద్యం, గ్రీవెన్స్, టాక్స్ కలెక్షన్స్, బడ్జెట్ తదితర రిజిష్టర్లను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, పంచాయతీరాజ్ చట్టం, స్టాండింగ్ కమిటీలు, ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలు, సమావేశాల నిర్వహణ, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు, విధులు, లేఅవుట్ల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, తదితర అంశాలపై కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులకు పంచాయితీ రాజ్ చట్టం 2018, విధులు, బాధత్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, డీపీవో రమణమూర్తి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెలు అభివృద్ధికి ప్రత్యేక అధికారులు కృషి చేయాలి.- కలెక్టర్ ప్రియాంక అలా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 06

ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం ప్రత్యేక అధికారుల భాధ్యతలు అప్పగించిందని, పల్లెలు అభివృద్ధికి ప్రత్యేక అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఆదర్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల విధులపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పాలకవర్గం ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం వరకు ముగియడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. జిల్లాలోని 479 గ్రామ పంచాయతీలకు 218 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ పాలకవర్గ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరిగే వరకు పరిపాలనా సౌలభ్యత కొరకు ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రత్యేక అధికారులు ద్వారా విధులు నిర్వహించుటకు అధికారాలు కల్పించినట్లు తెలిపారు. ప్రత్యేక అధికారులు పంచాయతి విధుల నిర్వహణపై అవగాహనకు ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రత్యేక అధికారులు చట్టంలో పేర్కొన్న విధంగా విధులు నిర్వహించుటకు సమగ్రమైన అవగాహన కలిగి ఉండేందుకు ఈ అవగాహన కార్యక్రమం దోహదపడుతుందన్నారు.

సర్పంచుల యొక్క అన్ని విధులు ప్రత్యేక అధికారులకు ఉంటాయన్నారు. గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణ, మొక్కలు పెంపకం, ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరణ, డ్రై వేస్ట్ వ్యర్థాలు నిర్వహణ, పన్నులు వసూళ్లు వంటి ఎంతో ప్రాధాన్యమైన విధులు నిర్వహించాల్సి ఉంటుందని గ్రామాలు అభివృద్ధిలో ప్రత్యేక అధికారుల విధులు అత్యంత ప్రధానమైనవన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు ప్రత్యేక అధికారులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో జరుగుతున్న పనులను ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయాలన్నారు. పంచాయతీల్లో జరుగుతున్న పనుల యొక్క బిల్లులు చెల్లింపులు ఫర్లకు మాత్రమే చెల్లింపు చేయాలని, వ్యక్తులకు చెల్లింపులు చేయొద్దని సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామి పథకం పనులను తనిఖీ చేయాలని చెప్పారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా తీరును పరిశీలించాలని ఎక్కడైనా పైపులైన్లు లీకేజిలు, మరమ్మత్తులున్నా తక్షణమే చేపట్టి మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు సరఫరా జరగాలన్నారు.

మంచినీటి కుళాయిలు లేని ఇళ్లను గుర్తించి కుళాయిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మంచినీటి ట్యాంకులను ప్రతి 10 రోజులకొకసారి పరిశుభ్రం చేపించాలని చెప్పారు. ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వం గ్రామాల పరిశుభ్రతకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలను చేపట్టిందని కార్యక్రమాలను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. ప్రారంభరోజైన 7వ తేదీన గ్రామసభలు నిర్వహించుట, గ్రామసభలకు మహిళా, యువజన సంఘాలతో పాటు గ్రామపెద్దలను, గ్రామస్థాయి అధికారులను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి ప్రత్యేక అధికారుల పాలనను వివరించాలన్నారు. అలాగే గ్రామంలోని సమస్యలను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించాలని చెప్పారు. ప్రజలు, ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళా సంఘాలు తదితరులు గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి గుర్తించిన సమస్యలు పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. యువత మద్యం, గుట్కా గంజాయి వంటి మత్తు పదార్థాల వ్యవనాలకు లోనవ్వడం వల్ల సంభవించే ఆరోగ్య సమస్యలు, అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. మదుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, డిప్యూటి సిఈఓ నాగలక్ష్మి, యంపిడిఓలు, యంపిఓలు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్.

## ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 06:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 5 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ రవి ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఎస్పీ కి వివరించారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని



తెలిపారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ఎస్బీ సిఐ నాగరాజు, అడ్మిన్ ఆర్ఐ రవి, హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకో

## - బాల్క సుమన్ కు కాంగ్రెస్ నేతల వార్నింగ్



తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసినా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. సందర్భంగా ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు నేలలోనే కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పతకాలలో 2 పతకాలను ఏర్పడిన రెండు రోజులకే అమలు చేసిందని త్వరలో ఉచిత విద్యుత్, గ్యాస్ 500 రూపాయలకు చేయబోతోందని, ఈ పతకాలను చూసి బి ఆర్ ఎస్ నాయకులకూ మతి భ్రమంచిందని , తెలంగాణ ప్రజలు సుఖంగా ఉండడాన్ని బి ఆర్ ఎస్ నాయకులూ జీర్ణించుకోలేక పోతున్నారని, గత పది సంవత్సరాల కాలంలో చేసినా అవినీతిని ముఖ్య మంత్రి ఒక్కక్కటి బయట పెడుతుంటే ఈ బి అర్ స్ నాయకులకు, దడ పుడుతోందని, తెలంగాణా ప్రజలు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పి ఇంట్లో కుసోబెట్టిన వీళ్ళ బుద్ధి మారడం లేదని, మరోసారి ఇలాంటి వేసాలు వేస్తూ బి ఆర్ ఎస్ నాయకులూ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, డీసీసీ ప్రధన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నర్సింహులు, సీనియర్ నాయకులు సుంకరి సెట్టయ్య, ఎంపిటిసి మోహన్ బాబు నాయక్, డి సీసీ ఎక్జిక్యూటివ్ మెంబర్ దొనేకన వెంకటేష్, జిల్లా ఓబీసీ సెక్రెటరీ పవన్ రాజ్, మహిల శాఖ అధ్యక్షురాలు చైతన్య మహెందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సొన్నయిల రఘు, బీసీ సెల్ అధ్యక్షులు రమగోని వెంకటేశ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, టౌన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, మండల ఉపద్యక్షులు రాజారాం నాయక్, సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ సోమోల్ల వెంకటేశ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలమల్లు, ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లపు రమేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అగభూసి తదితరుల పాల్గోన్నారు

# సంక్షేమ హాస్టళ్లను అధికారులు ప్రజాప్రతినిధులు సందర్శించాలి




వలిగొండ ఫిబ్రవరి 6 ప్రజాకలం: మండలంలో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లు,కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్ హాస్టళ్లను ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే సందర్శించి విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.ప్రభుత్వ హాస్టళ్లలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థుల ను పట్టించుకోకపోవడం వల్ల వార్డెన్ల నిర్లక్ష్యం మూలంగా భువనగిరిలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని,ప్రభుత్వం వెంటనే ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా వివిధ రకాల సంక్షేమ హాస్టళ్లు, కస్తూర్బా గాంధీ పాఠశాలలు మోడల్ స్కూల్లో భాగమై ఉన్న హాస్టలల్లో విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలు విని అవగాహన కల్పించే విధంగా తక్షణ చర్యలు జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాస్టల్లను సందర్శించి వారికున్న సమస్యల్ని వెంటనే పరిష్కారం చేయాలన్నారు.

అనేక సంవత్సరాలుగా హాస్టల్లో సౌకర్యాలు లేవని ఎన్నిసార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేసిన గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వమైన దూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థుల సంక్షేమం కోసం ఆలోచించి తగిన కనీస సౌకర్యాలు కల్పించాలని వారికి అన్ని రకాల అవగాహన తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# పెండెం ఆకర్ష్ ను అభినందించిన జిల్లా కలెక్టర్



తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం ఆకర్ష్ ఈనెల 28,29 తేదీల్లో గోవాలో జరిగిన నేషనల్ టైక్వాండో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించడంతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే అభినందించాడు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవాలో జరిగిన జాతీయ టైక్వాండో లో గోల్డ్ మెడల్, అండర్ 20 లో వాలీబాల్ లో గోల్డ్ మెడల్ ,బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ ,మూడు విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు .విద్యతో పాటు క్రీడల్లో కూడా మంచి నైపుణ్యం ఉండాలని ,భవిష్యత్తులో మరిన్ని గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు .

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయం ఏవో జగన్, టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు పెండెం శ్రీనివాస్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఎండి ఖదీర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి శ్రీకాంత్ , జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)
## అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)

# ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి




అడ్డగూడూర్ :ఫిబ్రవరి 06 (ప్రజా కలం ప్రతినిధి )

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి యువజన సమస్యలు పరిష్కరించాలని ముట్టడి చేయడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్ పెరబోయిన మహేందర్ లు మాట్లాడుతూ బీబీనగర్ లోని ఎయిమ్స్ లో అలాగే యాదాద్రి దేవస్థానంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లాలో ఉన్న పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని ఈ జిల్లాలో డ్రగ్స్ గంజాయిని నిషేధించాలని వారు డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వస్తూపుల అభిలాష్ ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని యాదాద్రి దేవస్థానం నిధులతో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని బడ్జెట్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కేంద్రంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో జరిగిన ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముట్టడి కార్యక్రమం కలెక్టరేట్ ముందు ఉద్రిక్తత కొనసాగింది పోలీసులు విద్యార్థి ,యువజన నాయకుల మధ్య తోపులాట జరిగింది కలెక్టరేట్ లోనికి ప్రదర్శనగా వెళ్లి అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారు సానుకూలంగా చదివి విన్న తర్వాత స్పందించి ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి నహీం సుద్దాల సాయి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూరారం జానీ ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల వెంకటేష్ కంబాల రాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మారుపాక లోకేష్ ఎం జానీ దినేష్ కళ్యాణ్ సాయి చరణ్ సుమన్ ప్రవీణ్ ప్రణయ్ రవితేజ దుర్గాప్రసాద్ సుమన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ పై అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

## యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్




**అడ్డగూడూరు : ఫిబ్రవరి 06( ప్రజా కలం ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మీద చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యల మీద కాంగ్రెస్ యువ నాయకులు మేకల పవన్ ఆధ్వ ర్యంలో అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మేకల పవన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మీద చేసినటువంటి అహంకారపూరిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని యావత్ తెలంగాణ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, తెలంగాణ నిరుద్యోగ పక్షాన ఏనాడు మాట్లాడని ఈ బానిస సుమన్ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పట్టుకుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సబబు కాదని ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయం చేస్తే ఎక్కడ దొరికితే అక్కడ భరిత పూజా తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో అడ్డగూడూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బాలెంల మహేందర్ ,ఊడుగు మల్లేష్, పనుమటి సుధీర్, కందుకూరి వంశీ, నారబోయిన లింగస్వామి, బూరుగుల సురేశ్, కందుకూరి సాగర్ పెరుమాళ్ళ నిఖిల్, బాలెంల మదన్ తదితరులు పాల్గొన్నారు

# బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు

భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి06, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యాలను ఖండిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యం లో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీత సుధాకర్ మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేతులు కట్టుకొని కుర్చోబొరని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన సిగ్గు శరం లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అయ్యే ప్రమాదం వుందని పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఓటమిని తట్టుకోలేక ఇలాంటి వ్యాఖ్యలను చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పైన చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని వెంటనే చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు వుంటాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీత సుధాకర్, ప్రధాన కార్యదర్శి జినుకల జయసూర్య, ఆర్ జి పి ఆర్ ఎస్ జిల్లా కన్వీనర్ గుణిగంటి రమేష్, మండల అధ్యక్షుడు గునిగంటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు గ్యార సందీప్, కార్యదర్శి చీరాల సుధీర్, జిల్లా కార్యదర్శి జింకల కుమార్, ఎన్ ఎస్ యు ఐ, అధ్యక్షులు కుక్క అరుణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాస్, కీర్తి సంజీవ, బుడ్డ యాదగిరి, అంకం సాయి, అదేపు అరవింద్, పెంట నవీన్, చెరల మహేందర్ , వేముల నరేశ్, కస్తూరి భాస్కర్, సీత భాను, నాగరాజు, రాము, విజయ్ తదితరులు పాల్గొన్నారు



# అడ్డగూడూర్ మండల కేంద్రం లో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం:



అడ్డగూడూర్ :ఫిబ్రవరి 06(ప్రజా కలం ప్రతినిధి )

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రం లో మంగళవారం మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాశం సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి మల్లేష్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. బాల్క సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని.. రేవంత్‌రెడ్డిపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ధ్వజమెత్తారు. చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ప్రజాక్షేత్రంలో తిరగనియ్యమని హెచ్చరించారు. అనంతరం సీఎంపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, వల్లంబట్ల రవీందర్ రావు, గూడేపు పాండు, బొమ్మగాని లక్ష్మయ్య, గోలి రాంరెడ్డి, బండి మధు, సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు, మారిశెట్టి మల్లేష్, ఆసర్ల మచ్చగిరి, నాయకులు బాలెంల సురేష్, ఎలిజాల ప్రకాశం, బాల్నే కొమురయ్య, కన్నెబోయిన నరసయ్య, బండారి నవీన్, పరికల మధు, పయ్యావుల సాయి, మందుల వెంకటేష్, బాలెంల నరేష్, మేకల తరుణ్, కత్తుల రమేష్, కత్తుల నరేష్ , బండి మహేష్, సోహెల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి చేనేత కళాకారుల పనితీరు అద్భుతం

**భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి06, (ప్రజా కలం)**

మగ్గంపై చేనేత కార్మికులు తయారు చేస్తున్న వస్త్రాలు అద్భుతంగా ఉన్నాయని నిఫ్ట్ విద్యార్థులు బృందం అన్నారు. పట్టణ కేంద్రం లోని గ్రామీణ పర్యాటక కేంద్రం హైదరాబాద్ లోని నిఫ్ట్ లో ఫ్యాషన్ మేనేజ్మెంట్ లో ప్రథమ సంవత్సరం చదువుతున్న 13 విద్యార్థుల బృందం మంగళవారం సందర్శించారు. పర్యాటక కేంద్రంలోని మగ్గాలపై చీరల తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. చేనేత కళాకారుల పనితనం అద్భుతంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఫ్యాషన్ రంగంలో చేనేత వస్త్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. చేనేత వస్త్రాలు ప్రాముఖ్యతకు తమవంతు ప్రచారానికి కృషి చేస్తామన్నారు. అధ్యాపకులు రాజ్యలక్ష్మి, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకో

## కెఎన్ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్



**ఆమనగల్ ఫిబ్రవరి 06, (ప్రజా కలం)** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మంచిర్యాలలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నమని కెఎన్ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ పేర్కొన్నారు. మంగళవారం విజయ్ రాథోడ్ మాట్లాడుతూ బాల్క సుమన్ తన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే తగిన రీతిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. శాసనసభ ఎన్నికల్లో ప్రజలు తనను చిత్తు చిత్తుగా ఓడించారని.

అయినా తనకు బుద్ధి రాలేదని. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ తనకు ఎంపీ టిక్కెట్ ఇస్తారని ఆశతోనే బాల్క సుమన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడని అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేశరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాల్క సుమన్ కు తగిన శాస్తి చెప్తారని అన్నారు.

# అభివృద్ధి లక్ష్యంగా గుమ్మడవెల్లి విజయ డైరీ

**-గుమ్మడవెల్లి విజయ డైరీ చైర్మన్ గొరిగే మల్లేష్**

**-గుమ్మడవెల్లి గ్రామ సర్పంచ్ గౌర ప్రభాకర్**



**మహేశ్వరం ఫిబ్రవరి 06, (ప్రజా కలం)** అభివృద్ధి లక్ష్యంగా గుమ్మడవెల్లి విజయ డైరీ కొనసాగుతుందని గుమ్మడవెల్లి విజయ డైరీ చైర్మన్ గొరిగే మల్లేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం గుమ్మడవెల్లి గ్రామంలో పాడి వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా గుమ్మడవెల్లి విజయ డైరీ చైర్మన్ గొరిగే మల్లేష్ అన్నారు. పాడి రైతుల అభివృద్ధి చెందే దిశగా ముద్ర లోన్ మరియు పిఎంఈజిపి స్కీమ్స్ ద్వారా సబ్సిడీ లోన్ ఇప్పించేందుకు మీర్ ఖాన్ పేట ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ గారిని మా రైతులకు లోను ఇవ్వ లని గ్రామానికి తీసుకువచ్చి రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశమునకు విజయ డైరీ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి బ్యాక్ మేనేజర్లు సునీల్ కుమార్ గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా రెండు మూడు పాల బిల్లులు సరిగా టైం కు రాకపోవడంతో రైతుల ఇబ్బందులకు గురి కాకుండా గొరిగే మల్లేష్ నెల నెలకు అప్పు తెచ్చి ఇవ్వడం జరుగుతుంది అని గుమ్మడవెల్లి గ్రామ సర్పంచ్ గౌర ప్రభాకర్ ఈ సమావేశంలో తెలిపారు.

# దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మెలో పాల్గొంటాం

## - తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్

**మహేశ్వరం, ఫిబ్రవరి 06, (ప్రజా కలం)** ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొంటామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కార్మికులు నర్సింహ్మా, భాస్కర్, అంజయ్య అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఐఎన్టియుసి ఏఐటియుసి సిఐటియు హెచ్ఎంఎస్ - ఐఎస్టియు ఐఎస్టియు - ఐఎఫ్టియు - బిఆర్డియు టిఎస్టియుసి ఎఐయుటియుసి) కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా (రైతు-వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) 2024 ఫిబ్రవరి 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించామని ఈ నిర్ణయంలో భాగంగా మన రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు కూడా సమ్మెలో భాగస్వాములు కావాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్-22, సబ్ సెక్షన్ (1) అనుసరించి ఈ సమ్మె నోటీస్ ఇస్తున్నాం. 20224 ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులందరూ పాల్గొంటున్నారని ఈ సమ్మె నోటీసు ద్వారా తమకు తెలియజేస్తున్నాము. సమ్మెకు సంబంధించిన డిమాండ్లను అనుబంధంగా జతపరుస్తున్నామని అన్నారు.

డిమాండ్స్

1. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26,000/-లు నిర్ణయించి అమలు చేయాలి
2. కార్మికుల్ని బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోట్లను రద్దు చేయాలి
3. మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసహరించుకోవాలి
4. ప్రభుత్వరంగ సంస్థల వాటాలు అమ్మడం, ప్రైవేట్పరం చేయడం ఆపాలి
5. కేంద్ర స్కీమ్లకు బడ్జెట్ తగ్గించొద్దు, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలి
6. అన్నిరకాల ఆహార వస్తువులపై జిఎస్టేని ఉపసంహరించాలి
7. నూతన విద్యా విధానం- 2022 చట్టాన్ని రద్దు చేయాలి




8. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి. అవసరమైన గ్యాస్ను సబ్సిడీకి ఇవ్వాలి
9. గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి ప్రొసిడింగ్ ఆర్డర్ ఇవ్వాలి
10. అక్రమ తొలగింపులు అరికట్టాలి. రాజకీయ వేధింపులు ఆపాలి
11. వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌళిక వసతులు కల్పించాలి
12. కాటన్ బట్టల యూనిఫామ్ ఇవ్వాలి. సామాజిక భద్రత కల్పించాలి
13. ప్రమాద భీమా, పిఎఫ్, ఇఎస్ఐఐ సౌకర్యం కల్పించాలి

ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నర్సింహ్మా, భాస్కర్, అంజయ్య పాల్గొన్నారు.

## కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను

# వెనక్కి తీసుకోవాలి

**- కడ్తాల్ మండల జడ్పిటిసి దశరథ్ నాయక్**

**-కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**



**కడ్తాల్,కల్వకుర్తి, ఫిబ్రవరి 06, (ప్రజా కలం)** నిన్న జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మీడియా ముఖంగా ఒక రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిని రండా అని సంబోధించడం ఎంతవరకు కరెక్ట్ అని వారి మాటలను ఈ మీడియా ముఖంగా ఖండిస్తున్నామని కడ్తాల్ మండలం జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం తీవ్రంగా ఖండించారు.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఆగమైపోతుందని మనకు రావలసిన నీళ్లు నిధులు నియామకాలు మన తెలంగాణ ప్రజలకు అందడం లేదని తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చావు నోట్లో తల పెట్టి రాష్ట్రాన్ని సాధించిపెట్టి అభివృద్ధి పథంలో నడిపి తెలంగాణకు దిశా నిర్దేశం చేసిన మన తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావుని దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసమని తెలియజేశారు అదేవిధంగా ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి ఉండి ఎంతో హుందాగా వ్యవహరించాల్సిన స్థాయిలో ఉండి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడడం ఆయన సంస్కారానికి అద్దం పడుతున్నాయని తెలియజేశారు.


అదేవిధంగా రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో ప్రజలకు కావలసిన అవసరాలు ఏంటో తెలుసుకొని వ్యవహరిస్తే బాగుంటుంది అని తెలియజేశారు. మీడియా ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టులపై మాట్లాడకుండా కేసీఆర్ని పట్టుకొని అనుచిత వాక్యాలు చేస్తూ దానిలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ని రండ అని సంబోధించడం... ఈ కల్వకుర్తి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల వైస్ ఎంపీపీ ఆనంద్, మండల బిఆర్ఎస్ పార్టీ రైతు అధ్యక్షులు జోగు వీరయ్య, కడ్తాల్ టౌన్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ కొప్పు కృష్ణ, వార్డ్ మెంబర్ శ్రీను లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె లో పాల్గొంటాం

**- తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి కవిత**

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అలవాల రవికుమార్**

**- సీఐటీయూ మహేశ్వరం మండల కన్వీనర్ ఏర్పుల శేఖర్**



**మహేశ్వరం ఫిబ్రవరి 06, (ప్రజా కలం)** 2024 ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ రాష్ట్రంలోని అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరూ పాల్గొంటారని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి కవిత,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అలవాల రవికుమార్,సీఐటీయూ మహేశ్వరం మండల కన్వీనర్ ఏర్పుల శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఐఎన్టిటియుసి ఏఐటియుసి సిఐటియు - హెచ్ఎంఎస్ సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా రైతు-వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) 2024 ఫిబ్రవరి 16న ఇఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉద్యోగ, సంఘాలకు అనుబంధ యూనియన్గా ఉన్న మేము ఐసిడిఎస్కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ జాతీయ సమ్మెతో పాటు గ్రామీణ బంద్ భాగస్వాములమౌతున్నామని తెలియజేస్తూ, పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్-22, సబ్ సెక్షన్ (1) అనుసరించి ఈ సమ్మె నోటీస్ ఇస్తున్నాం అన్నారు. 2024 ఫిబ్రవరి 16న జరుగనున్న దేశవ్యాపిత సమ్మెలో మా యూనియన్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)లోని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరూ పాల్గొంటారని తెలియజేస్తున్నాం. ఈ సమ్మెకు సంబంధించిన డిమాండ్లను దీనితో జతపరుస్తున్నామని

డిమాండ్స్

1. ఐసిడిఎస్కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలి.
2 45వ ఐఎల్సి సిఫారసుల ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులను కార్మికులుగా గుర్తించాలి.
3. కనీస వేతనం రూ. 26,000/-లు చెల్లించాలి.
4. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలి.
5. ప్రతినెలా రూ. 10,000/-లు పెన్షన్ చెల్లించాలి. ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి. 6. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.
7. నాలుగు లేబర్ కోడు విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలి.
8. ప్రభుత్వరంగ సంస్థల వాటాలు అమ్మడం, ప్రైవేట్ పరం చేయడం ఆపాలి.
9. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలి. పని రోజులు 200లకు పెంచాలి. రోజుకు రూ. 600/-లు కనీస వేతనం ఇవ్వాలి.
10. గ్యారంటీతో కూడిన సేకరణతో పాటు, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఎసి2 ం 50% ఉండేలా ఇచ్చి చట్టబద్ధత కల్పించాలి. జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలి.
11. ధరల పెరుగుదలను అరికట్టాలి. ఆహార మరియు నిత్యావసర వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించాలి. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంట గ్యాస్పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలి.
12. ప్రజా పంపిణీ వ్యవస్థ (పెడిఎస్) ను విస్తరింపజేయాలి. 14 ముఖ్యమైన వస్తువులు చేర్చి దాని పరిధిని విస్తరించాలి
13. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పాలసీని రద్దు చేయాలి
14. అట్టడుగు వర్గాలపై అణచివేతను అరికట్టాలి. సామాజిక న్యాయాన్ని కాపాడాలి
15. సార్వత్రిక నాణ్యమైన ఆరోగ్యం, విద్యను అందించడం, జాతీయ విద్యా విధానం (ఎన్ ఇపి) 2022ను రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి కవిత సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అలవాల రవికుమార్, సీఐటీయూ కందుకూర్ మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్, సీఐటీయూ మహేశ్వరం మండల కన్వీనర్ ఏర్పుల శేఖర్, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, స్వరూప, శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను వెంటనే అరెస్టు చేయాలి

## పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్లో బాల్క సుమన్ పై ఫిర్యాదు చేసిన

## తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జానకి రామ్ ,శివగళ్ళ యాదయ్య




**మహేశ్వరం ఫిబ్రవరి 06, (ప్రజా కలం)** బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జానకి రామ్ ,శివగళ్ళ యాదయ్య ఆధ్వర్యంలో పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్లో బాల్క సుమన్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మీద మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన చెప్పుతో కొడతా, తొక్కుతా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. కావున అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోని అతనిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్లో తుక్కుగుడ మున్సిపాలిటీ నాయకులు సి ఐ గురువా రెడ్డి కి కంప్లైంట్ చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఒక హోదాలో ఉన్నారని నోరు అదుపులో పెట్టుకొని మర్యాదగా మాట్లాడాలని లేకుంటే బాల్క సుమన్ కు మూల్యం చెల్లించక తప్పదని పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జానకి రామ్ ,శివగళ్ళ యాదయ్య, కోటగళ్ళ రాజ్ కుమార్,రెడ్డిగళ్ళ అజయ్,బూడిద శ్రీకర్ గౌడ్,కప్పల రాజు,బుసనగరి స్వామి,కమొల్ల మహేష్,దానని హెరాల్డ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కోరిన గుమ్మడవెల్లి సర్పంచ్ గౌర ప్రభాకర్ ఎంపిటిసి రేఖ బాబురావు

**మహేశ్వరం ఫిబ్రవరి 06, (ప్రజా కలం)** :గుమ్మడి వెల్లి గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ గుమ్మడవెల్లి సర్పంచ్ గౌర ప్రభాకర్ ఎంపిటిసి రేఖ బాబురావు మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం గుమ్మడి వెల్లి గ్రామంలో సిసి రోడ్ల గురించిహొనిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం సహకరించి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి సర్పంచ్ గౌర ప్రభాకర్,ఎంపిటిసి రేఖ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**-ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలను విద్యుత్ సిబ్బందికి ఇవ్వండి**

**-గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందండి**

**-యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మొహ్మద్ ఇమ్రాన్ బాబా**

**మహేశ్వరం, ఫిబ్రవరి 06, (ప్రజా కలం)** రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్తులో ఉచితంగా ఇవ్వనుందని కల్వకుర్తి నియోజకవర్గం,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మొహ్మద్ ఇమ్రాన్ బాబా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని పొందాలని సూచించారు. విద్యుత్తు అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ జిరాక్స్ పత్రాలను తీసుకుంటారని తెలిపారు. ఈ రెండు రకాల జిరాక్స్ పత్రాలను విద్యుత్ శాఖ అధికారులు లేదా సిబ్బందికి అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొహ్మద్ ఇమ్రాన్ బాబా కోరారు.





# అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

బస్తీ ప్రజల అందరితో కలిసి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం 129 సూరారం డివిజన్ పరిధి శ్రీ కృష్ణ నగర్ లో జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికలలో, 135ఓట్ల మెజార్టీతో, అధ్యక్షునిగా గెలుపొందిన దానం శివ గుప్తా (చక్రం పానల్ ) ఎన్నికయ్యారు. శ్రీకృష్ణా నగర్ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడు దానం శివగుప్త చక్రం పానల్ సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామం, సిపిఆర్ కాలనీ నివాసంలో, ఆయనని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల, శాలువాతో సత్కరించినారు. ఈసందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన చక్రం పానెల్ వారిని అభినందిస్తూ, శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి పనులకు సంక్షేమ సంఘం వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో చక్రం పానెల్ సభ్యులు లక్ష్మణ్, అభిలాష్, బషీర్, కృష్ణారెడ్డి, యాదయ్య, శీను, నవీన్, యోగి, శివ నాయక్, శంకర్ గౌడ్, లత, లక్ష్మి, కవిత, షీలా, దేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు దిశగా పని చేయాలి: కోలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

మల్కాజ్గిరి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు దిశగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కోలన్ హన్మంతరెడ్డి పిలుపునిచ్చారు.



మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ లో పార్లమెంటరీ ఎన్నికల బూత్ స్థాయి సమావేశం పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకర్గాని 10 కోట్ల నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృత్జతలు తెలిపారు. నియోజకవర్గానికి కేటాయించిన 10 కోట్ల నిధులను ఒకొక్క డివిజన్ కి కోటి రూపాయలతో 20% స్కూల్స్, 10% నీటి సమస్యలు 70% నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్స్, ప్యాచ్ వర్క్, కమ్యూనిటీ హాల్స్ వంటి వాటికి ఉపయోగిస్తామని వివరించారు. నియోజకవర్గంలో తలెత్తిన అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కలిసికట్టుగా కృషి చేయాలి: మల్లారెడ్డి




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అందరు కలిసికట్టుగా కృషి చేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన సమక్షంలో తనయుడు మల్లారెడ్డి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ భద్రా రెడ్డిని కుత్బుల్లాపూర్ నాయకులు మర్యాదపూర్వంగా కలిశారు . సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి భారీగా ఓట్లు వచ్చే విధంగా పనిచేయాలన్నారు. తనను ఆశీర్వదించినట్లుగా తన బిడ్డను కూడా ఆశీర్వదించి సేవకుడిగా పార్లమెంటు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ జిహెచ్ఎంసి డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్ సీనియర్ BRS నాయకులు ఎత్తరి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగత్ పల్లి రోడ్ లో టిప్పర్ బోల్తా

### -పంట పొలాల్లో బోల్తా పడ్డ టిప్పర్.

భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి06, (ప్రజా కలం)



మండలంలో మంగళవారం జగత్ పల్లి గ్రామ శివారులో జగత్ పల్లి నుండి పెద్దగూడెం వెళ్లే రహదారిలో అటుగా వెళుతున్న టిప్పర్ ఎదురుగా వచ్చిన కారుకు దారి ఇవ్వబోయి పంట పొలాల్లో బోల్తా పడింది. కాగా ఈ ప్రమాదంలో డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామస్తులు ఇప్పటికే కల్వర్టు నిర్మాణాలు సరిగ్గా లేవని కాంట్రాక్టర్లకు చెబుతున్న వినిపించుకోకుండా దారిని ఏర్పాటు చేస్తున్నారని, గతంలోని ఎన్నో పెద్ద వాహనాలు బోల్తా పడుతు న్న అధికారులు ఏ విధంగా పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు కల్వర్టు నిర్మాణాలను సరిగ్గా నిర్మించి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుకుంటున్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం కార్యక్రమం

### అమ్మవారికి బోనాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్న భక్తులు





శామీర్ పేట్: ఫిబ్రవరి 06 (ప్రజా కలం ప్రతినిధి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం జరిగింది. మంగళవారం మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వడి బియ్యం పోసి, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇందులో భాగంగా అల్వాల్ ప్రాంతాని చెందిన తుమ్మల నరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య తుమ్మల లక్ష్మి, కుటుంబ సభ్యులు నవ్య, పవన్ రెడ్డి, శామీర్ పేట కు చెందిన వజ్జల స్వరూప కుటుంబ సభ్యులు 25 కేజీల బియ్యం, మంచి నూనె, కూరగాయలు, పశ్చిమగోదావరి జిల్లా పూళ్ళ గ్రామానికి చెందిన వర్ధినేడి రంగయ్య, ధనలక్ష్మి దంపతులు అమ్మవారి అన్నదానంలో పరమాన్నం వితరణ చేశారు. అలాగే శామీర్ పేట కు చెందిన దేశం నరేష్ గౌడ్, మేఘన దంపతులు, కూతురు వంట కట్టెలు అందజేశారు.

బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డితో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలం కు చెందిన భక్తులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# ప్రపంచాన్ని శాసిస్తున్నది సైన్స్

### తుర్కపల్లి లో సెయింట్ మేరీ సెంట్రల్ స్కూల్లో సైన్స్ ఫెయిర్




శామీర్ పేట: ఫిబ్రవరి 06 (ప్రజా కలం ప్రతినిధి) ప్రపంచాన్ని శాసిస్తున్నది సైన్సేనని తుర్కపల్లి పరిధిలోని సెయింట్ మేరీ సెంట్రల్ స్కూల్ కరెస్పాండెంట్ ఎల్లు వరప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం శామీర్ పేట మండలం తుర్కపల్లి పరిధిలోని సెయింట్ మేరీ సెంట్రల్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పరిశోధనలు ప్రగతికి బాటలు వేస్తాయని ఆయన చెప్పారు. ప్రపంచంలో సైన్సే జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సైన్స్ ప్రదర్శనకు అతిథులుగా గోపు ఇన్నారెడ్డి, ఎల్లు తిరుపతిరెడ్డిలు విద్యార్థులను అభినందించారు. సైన్స్, గణితం, మాథ్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ తదితర సబ్జెక్టుల మీద 150 కు పైగా ప్రద ర్శనలు ఏర్పాటు చేశారు, ప్రదర్శనలను తిలకించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, సెయింట్ మేరీస్ విద్యానికేతన్ ప్రజ్ఞాపూర్ విద్యార్థులు, తుర్కపల్లి లోని గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులు కూడా ప్రదర్శనలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణ పనులను పరిశీలించిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి



మహేశ్వరం ఫిబ్రవరి 06, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం అల్మాస్ గూడ గ్రామ పరిధి లోని కోమటికుంట , పోచమ్మ కుంట లకి సంబంధించి సుందరీకరణ పనులను మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి పరిశీలించారు. అల్మాస్ గూడ లో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి (కె ఎల్ ఆర్ ) పర్యటించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి చెరువుల సుందరీకరణ పనులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. నాలుగు సంవత్స రాల క్రితం బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా సుందరీకరణ పనులు చేస్తాం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తాం అని చెప్పిన ఇంత వరకు పూర్తి కాలేదు ఒక సంవత్సరంలో సుందరీకరణ వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం అన్నారు.అందుకు మొదట రెండు చెరువులకు రెండు కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించి మరో సంవత్సరం తర్వాత మరో రెండు కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు అప్పటి ప్రభుత్వ పెద్దలు చెప్పారు మరి ఎన్ని కోట్ల రూపాయలు మంజూరు చేసారు ఎంత ఖర్చు చేస్తున్నారని ఈ సుందరీకరణ పనుల్లో నాణ్యత లేదని కాంట్రాక్టర్లతో స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు అవినీతికి పాల్పడుతున్నారని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని గతంలో మేము కాంగ్రెస్ పార్టీ తరపున అనేక విధాలుగా కలెక్టర్ మరియు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం మా మాటలు పట్టించు కోలేదని మేము ఈ రోజు మా నాయకుడు కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకురాగా ఇన్నేళ్లు అయినా ఇంకా ఈ సుందరీకరణ వాకింగ్ ట్రాక్ పూర్తి కాకపోవటం ఏమిటని అవాక్కయిన కె ఎల్ ఆర్ చెరువుల సుందరీకరణ పేరుతో చెరువుల పరిధిని కుదించటం దారుణమని ఎఫ్ టీ ఎల్ పరిధి బఫర్ జోన్ లోపలి వైపు బండ్ నిర్మించటం నేను ఎక్కడా చూడలేదని ఈ విషయం లో సంబంధిత అధికారులతో మాట్లాడి విచారణ చేయించి ఇందుకు బాధ్యులైన వారి పైన కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు ఉంటాయని ఇంకా జాప్యం జరగకాకుండా ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా సుందరీకరణ పనులు జరిగేలా ఎలాంటి అవినీతి కి తావు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కోమటి కుంట ,పోచమ్మ కుంట ల సుందరీకరణ మరియు వాకింగ్ ట్రాక్ పనులు వెంటనే పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకుంటుందని కే ఎల్ ఆర్ చెప్పారు.కోమటి కుంట , పోచమ్మకుంట ,ఎర్రకుంట లు ఆ పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్ని కబ్జా చేయటానికి ప్రయత్నిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు గాని ఆ పార్టీ నేతల కబ్జాలను వెలికి తీస్తామని అలాగే వారికి సహకరించిన అధికారులను భరతం పడతామ్ అని ఈ సందర్బంగా కే ఎల్ ఆర్ చెబుతూ తెలంగాణ వ్యాప్తంగా గత పదేళ్లలో ప్రభుత్వ భూములను చాలా వరకు అప్పటి అధికార పార్టీ కి చెందిన వారు కబ్జాలు చేసారని గత రెండు నెలల క్రితం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాదారుల పైన కఠినంగా వ్యవరిస్తోందని కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల ను కబ్జా దారుల నుండి వెనక్కి తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇంటి స్థలాలు లేని పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని ఈ సందర్బంగా కే ఎల్ ఆర్ తెలియ చేసారు.ఎవరైనా కాలనీల లో ఉండే పార్క్ స్థలాలను కబ్జా చేసినా వాటిని గుర్తించి వెంటనే పార్క్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి సంబంధిత కాలనీ అసోసియేషన్ వారికీ అప్పగిస్తామని కే ఎల్ ఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## 10వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని 10వార్డులో మంగళవారం రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు స్థానిక కౌన్సిలర్ బొంగునురి నవనీత శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, శంభీపూర్ కృష్ణ, సాయి యాదవ్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, యస్వి సురేందర్ రెడ్డి, ఎక్స్ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ వైస్ ప్రసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మున్సిపల్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, నాయకులు పి.వి.రావు, మహిపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, యాదిరెడ్డి, శేఖర్ యాదవ్, వెంకటేష్, రాము, హరీష్, రాజేష్, లడ్డు, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### : సొంటిరెడ్డి పున్నారెడ్డి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గాజులరామారం డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలు అడిగి తెలుసుకుని సాధ్యమైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులకు వివరించారు. ప్రజా సమస్యలను అధికారుల దగ్గరుండి పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బస్తి ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పరిశ్రమ యజమానులకు సమ్మె నోటీసులు ఇచ్చిన కార్మిక సంఘం



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

ఫిబ్రవరి 16 భారత్ బంద్ సందర్భంగా జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలో స్ట్రైక్ నోటీసు, కరపత్రాలు పంచడం జరిగిందని సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరి 10న దేశవ్యాప్తంగా బంధువులు విజయవంతం చేయాల్సిన అవసరం అందరిపైన ఉందన్నారు. సమ్మెలో కార్మిక సంఘాలు కార్మిక నాయకులు ఉద్యోగ సంఘాలు యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మోడీకో హటావో దేశ్ కో బచావో అనే నినాదంతో ముందుకు సాగాలని తెలిపారు. విద్యా, వైద్యం, నిరుద్యోగం అధికంగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వడలు అభివృద్ధి వదిలేసి గుడుల అభివృద్ధి పేరుతో ప్రజలను పక్కదోపటిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో అంజయ్య, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్

మహేశ్వరం ఫిబ్రవరి,06,(ప్రజా కలం)

ప్రముఖ సినీ నటులు మెగాస్టార్ చిరంజీవి కి పద్మ విభూషణ్ ప్రకటించిన నేపథ్యంలో వారి నివాసంలో రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో రెండవది ఐన పద్మ విభూషణ్ ప్రకటించిన నేపథ్యంలో ఆయనకు పుష్పగుచ్చం అందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. దేవేందర్ గౌడ్ గారితో తనకు వున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఆయన మాతో ఎంతో ఆత్మీయంగా ముచ్చడించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.



Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com